వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 11, నవంబర్ 2024 16 పేజీలు




## విద్యార్థినిలకు చదువులతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యం



2లో.. కేజీబీవీ తనిఖీలో జిల్లా కలెక్టర్

# కెసిఆర్ చేసిన సర్వే ఏమైంది



భీమదేవరపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేసిన సర్వే ఏమైందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఆదివారం రోజున భీమదేవరపల్లి మండలం రంగయ్య పల్లె గ్రామం లోని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలోభారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం పిడుగుపాటుకు ఇల్లు దగ్ధమైన ఎర్ర బోసు రాధిక పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలోనే కెసిఆర్ చేసిన సమగ్ర సర్వే ప్రభుత్వానికి అందించాలని సర్వేకు ఖర్చయిన మొత్తాన్ని కేసీఆర్ దగ్గర ముక్కుపిండి వసూలు చేయాలని..

- సమగ్ర సర్వేపై బీజేపీ వ్యతిరేకం కాదు
- రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి పైన ప్రజలకు నమ్మకం లేదు
- బోనస్ ఎగ్గొట్టేందుకే కొనుగోలు కేంద్రాలు ఆలస్యం: కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్



2 లో..



2 లో..

# ఎక్కడి ధాన్యం అక్కడే

మంగపేట, ప్రభాతవార్త:
మంగపేట మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి భోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం దానితో అన్నీ కొర్రీలే కనిపిస్తున్నాయి. ధాన్యాన్ని పరిశీలించడానికి ప్రత్యేక మెషిన్‌లను ఇస్తామని జిల్లా కలెక్టర్ గతంలోనే ప్రకటించారు. గత నెల రోజులుగా ధాన్యం కోతలు ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం రాశులుగా ఉన్నాయి వర్షాలు పడితే రైతుల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకం. ప్రభుత్వం ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు జిల్లా కలెక్టర్, డీసీఓ, డీఎస్ఓ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

- ధాన్యం తరలింపులో అధికారుల అలసత్వం
- గ్రేడ్ ఏ ధాన్యంలో అన్ని తిరకాసులే
- ప్రారంభం కాని ధాన్యం తరలింపు - పట్టించుకోని అధికారులు
- రోజు రోజుకూ ఆలస్యమవుతున్న ధాన్యం తరలింపు
- ఆంధోళనకు గురవుతున్న రైతులు

## సాఫీగా కొనసాగుతున్న

# సమగ్ర కుటుంబ సర్వే

- సర్వేకు సానుకూలంగా స్పందిస్తున్న కుటుంబ యజమానులు
- సర్వే ద్వారా సంక్షేమ పథకాలకు ఎలాంటి ఆటంకాలు ఉండవంటు అధికారుల భరోసా
- కుటుంబాలు యజమానులు చెబుతున్న వివరాలు గోప్యంగా ఉంచబడుతాయంటున్న అధికారులు



16లో..

సంగెం, ప్రభాతవార్త:
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా ప్రతిపాదికన కులగణనతో పాటు సమగ్ర కుటుంబ సమాచార ప్రక్రియ సేకరించే దిశగా ముందడుగు వేసింది. ఈ నేపథ్యంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులను సర్వం సిద్ధం చేసి 9వ తేది నుండి 18వ తేది వరకు సర్వే చేపట్టడానికి అధికారులను రంగంలోకి దింపింది. సర్వేలో భాగంగా ఈ నెల 9 నుండి 18 వరకు ఒక్కొక్క ఎన్యూమనేటర్ 150 ఇండ్ల చొప్పున సర్వే నిర్వహిస్తారు. ఇందులో 19వ తేది నుండి 27వ తేది వరకు...



2 లో..

# రాజవరంలో సర్వేతీరు పరిశీలన

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
చిల్పూరు మండలం చిన్నపెండ్యాల, రాజవరం గ్రామాలలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సమగ్ర కుటుంబ సర్వే తీరును, సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వే బృందంతో వెళ్లి వివరాలు సేకరిస్తూ ఫారాలను నింపే విధానాన్ని పరిశీలించారు. మండలంలో జరుగుతున్న సమగ్ర సర్వే పట్ల ఎన్యుమరేటర్లకు సూపర్‌వైజర్లకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

- కోడ్ ప్రశ్నలను తప్పనిసరిగా నింపాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

# ఎక్కడి ధాన్యం అక్కడే

**మొదటిపేజీ తరువాయి**

మంగపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారు. గత నెల రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సన్నరకం ధాన్యానికి భోనస్ రూపాయలు 5వందలు ఇస్తామని ప్రకటించారు. ఇప్పుడు భోనస్ రావాలంటే అనేక ఆంక్షలు విధిస్తున్నారు. ధాన్యాన్ని పరిశీలించడానికి మెషిన్‌లు ప్రతీ సెంటర్‌కు ఇస్తామని తెలిపిన అధికారులు నేటి వరకు ఆమెషిన్‌లు అందించలేదు. దీనితో ఎక్కడి ధాన్యం అక్కడే నిలిచి పోయాయి. అధికారులు సమిక్షా సమావేశాలతోనే కాలం వెల్లదీస్తున్నారు. అసలు ఈసారి ధాన్యం తరలింపు ఎప్పుడు చేస్తారు అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈసారి ధాన్యాన్ని తరలించడానికి మిల్లులకు అవకాశం ఇవ్వడం లేదు ప్రతీ సెంటర్‌కు ప్రత్యేకంగా గోధాములను కెటాయించారు. ధాన్యాన్ని తరలించాలంటే సవాలక్ష సవాళ్ళను రైతులు ఎదుర్కోవలసిన పరిస్థితి నెలకొంది. ఎక్కడి ధాన్యం అక్కడే ఉంటే వర్షాలకు కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది కనుక జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు ఆదేశాలు ఇవ్వాలని, రైతులను ఆదుకోవాలని ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించాలని రైతులు కోరుతున్నారు.



# కెసిఆర్ చేసిన సర్వే ఏమైంది

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. సమగ్ర సర్వేకు బిజెపి వ్యతిరేకం కాదని తెలంగాణ ప్రభుత్వం పైనే ప్రజలకు చిత్తశుద్ధి నమ్మకం లేదని అన్నారు. సమగ్ర కుల గణన సర్వే కోసం వెళ్తే ప్రజలు 6 గ్యారెంటీ లపై వృద్ధులు పెన్షన్ పై కళ్యాణ లక్ష్మి తులం బంగారం పై ప్రభుత్వం ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. వరి పంటపై ఇచ్చే బోనస్ ఎగ్గొట్టేందుకే కొనుగోలు కేంద్రాలని ఆలస్యంగా ప్రారంభిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఇప్పటివరకు 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ ప్రభుత్వం ఇప్పటివరకు 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని సమాచారం ఉందని అన్నారు. వరి కొనుగోలు కేంద్రం ఆలస్యంగా ప్రారంభిస్తే ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి ప్రభుత్వ వ్యక్తులకు కమిషన్లు పొందుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలివిగా రైతన్న ఇబ్బందుల గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతు భరోసా తో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మాచర్ల కుమార్ దొంగల కొమురయ్య అంబీర్ కవిత మూల రాము ఐలయ్యసదానందం మేకల రాజు వికాస్ సింగం రాజేందర్ వీరన్న శ్రీనాథ్ అజయ్ తదితరు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజవరంలో సర్వేతీరు పరిశీలన

**మొదటిపేజీ తరువాయి**

ఫారంలోని ప్రతీ ప్రశ్నకు సరైన సమాచారాన్ని సేకరించాలని, సేకరించిన వివరాలను సూపర్‌వైజర్లు పలు మార్లు పరిశీలించాలన్నారు. అలాగే డేటా ఎంట్రీ



ఆపరేటర్లు ఫారంలోని పూర్తి సమాచారాన్ని నమోదు చేస్తున్నారా లేదా అనేది చూడాలన్నారు. అనంతరం రాజవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రతీ రోజు తేమశాతం రికార్డు చేయాలని నిర్వాహకులకు సూచించారు. సాధ్యమైనంత వరకు తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అదేరోజు తరలించాలన్నారు. కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. తేమశాతంలను కూడా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కేంద్రంలో ధాన్యం నిల్వలు పేరుకపోకుండా అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం పరిశీలిస్తూ రైతు ఎదురుగానే తేమశాతం నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు.

## ఇంటింటి సర్వేపై సామాన్యుల్లో ..

# కోటి అపోహాలు

**-అపోహలను తొలగించడంలో అధికారులు విఫలం**
**-కులగణనా ... సంక్షేమ పథకాల తొలగింపునా ?**
**-కేసీఆర్ సమగ్ర సర్వేకు, రేవంత్ ఇంటింటి సర్వేకు తేడా ఏంటి ?**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో కుటుంబాలను గుర్తించే ప్రక్రియ పూర్తి చేసుకుని ప్రతీ పౌరుడి సమగ్ర సమాచారం కోసం సర్వే కార్యక్రమం ఆదివారం నుండి ప్రారంభమైంది. అయితే ఈ సర్వేపై సామాన్య ప్రజల్లో అనేక అపోహలు, అనుమానాలు కూడగట్టుకుని ఉన్నాయి. వీటిని నివృత్తి చేయడంలో ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు కానీ దృష్టి సారించిన దాఖలాలు లేవు. ఇప్పటికే అనేక గ్రామాలలోని ప్రజలు ఈ సర్వే ద్వారా సంక్షేమ పథకాలను తొలగిస్తారని, ప్రభుత్వం నుండి వచ్చే అనేక ప్రోత్సాహకాలకు దూరం కావాల్సి వస్తుందని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు దూరం అవుతామని అపోహలతో సర్వేకు దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లు సమాచారం. ఇదేఅదునుగా అనేకమంది ప్రభుత్వ వ్యతిరేకులు రకరకాల అపోహలను ప్రజల్లో సృష్టిస్తున్నారు. దీనికి తోడు సైబర్ క్రైమ్ మోసగాళ్ళు రకరకాల మోసాలతో సర్వే టీమ్‌ల అవతారమెత్తి సామాన్యుడి వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని ఎవరికి ఎటువంటి డాక్యుమెంట్స్ ఇవ్వవద్దని, స్వయాన సైబర్ క్రైమ్ అధికారులే హెచ్చరిస్తున్నారు. దీనితో ఈ సర్వే అనుమానాలు, అపోహాల మధ్యన ప్రారంభమైందని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు.

**కులగణనా ... సంక్షేమ పథకాల తొలగింపునా ?**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ కులగణన నిర్వహించి బీసీలకు న్యాయం చేస్తాయని స్వయాన రాహుల్‌గాంధీ ప్రకటించారు. దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన రేవంత్‌రెడ్డి బీసీ కులగణన చేపడతానని ప్రకటించారు. ఇటీవల క్యాబినెట్ సమావేశం సాక్షిగా బీసీ కులగణన చేపట్టామని చెప్తూనే దానిని సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేగా మార్చేశారు. ఈ సర్వేలో కులగణనతో పాటు ప్రతి కుటుంబానికి సంబంధించి 75 రకాల సమాచారం సర్వేకు వచ్చిన ఎమ్యూనరేషన్ అధికారి సేకరించనున్నారు. దీనితో ప్రజలలో సంక్షేమ పథకాలు తొలగిస్తారనే అపోహాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా సర్వేలో కుటుంబసభ్యుల వ్యక్తిగత వివరాలు ప్రభుత్వం నుంచి పొందుతున్న సంక్షేమ వివరాలు, ఆస్తుల వివరాలు, ఆర్థిక పరమైన వివరాలు సేకరించనున్నారు. ఈ సర్వేకు సంబంధించి ఇప్పటికే అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం భద్రాచలంలో 12,464 కుటుంబాలు, చర్ల మండలంలో 12,704 కుటుంబాలు, దుమ్ముగూడెం మండలంలో 13,994 కుటుంబాలు గుర్తించినట్లు తెలియజేశారు. అదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రూరల్ ప్రాంతంలో 2,57,276 కుటుంబాలు, అర్బన్ ప్రాంతంలో 63,816 మొత్తం జిల్లాలో 3,21,092 కుటుంబాలు గుర్తించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్‌గా తీసుకుని అమ్యూనరైటర్‌లను కేటాయించడం జరిగింది. ఒక్కొక్క యూనిట్‌కు ఒక్కో ఎమ్యూనరేషన్‌ను కేటాయించడం జరిగింది. ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలో ప్రజల నుండి ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా, రేషన్‌కార్డు నెంబర్, తదితర వివరాలను సేకరించడంతో ఆర్థిక స్థితిగతులను బట్టి పెన్షన్, రేషన్‌కార్డు, ఆరు గ్యారెంటీల ద్వారా లబ్ధిపొందిన సంక్షేమ పథకాలు ఎక్కడ రద్దు చేస్తారోనని ప్రజల్లో అనేక అపోహాలు ఉన్నాయి. వాటిని తక్షణమే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కానీ పత్రిక ప్రకటన ద్వారా నివృత్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**-కేసీఆర్ సమగ్ర సర్వేకు, రేవంత్ ఇంటింటి సర్వేకు తేడా ఏంటి ?**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటి ముఖ్యమంత్రిగా ఎన్నికైన కే.చంద్రశేఖర్‌రావు 2014 ఆగష్టు 19న సమగ్ర సర్వే నిర్వహించారు. అప్పుడు కూడా భారతదేశంలో ఏ రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర సర్వే ఒక తెలంగాణ రాష్ట్రమే నిర్వహిస్తుందని, ఈ సర్వే ద్వారా తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు మారిపోతుందని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు తలుపుతట్టి చేరుతాయని ప్రకటించారు. ఇంచుమించూ నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా దేశం మొత్తం తెలంగాణలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే వైపు తొంగి చూస్తుందని ప్రకటించారు. సుమారు 10 సంవత్సరాల క్రితం చేసిన సర్వే నేటికి ఆచరణలో శూన్యం... కోర్టుల పేరు చెప్పి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చేసిన సమగ్ర సర్వే ఏమైందో ఇప్పటికి అంతుచిక్కని ప్రశ్న. ఇప్పటి సర్వే అయినా ఇటు బీసీ వర్గానికి, అటు పేద ప్రజలకు ఉపయోగపడుతుందా, లేదా గతం మాదిరిగా జరుగుతుందా అని రాజకీయ విశ్లేషకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వాలు అట్టహాసంగా ప్రారంభించిన పెద్ద పెద్ద ప్రాజెక్టులన్ని ఆన్‌లైన్ చేసే విధానంలో అనేక తప్పులు నమోదు అవుతున్నాయి. ఉదాహారణకు ఆధార్ నమోదులో తప్పులు, గ్రామాన సెంటర్‌లను ప్రారంభించి అవగాహన లేని టెక్నిషియన్‌లతో ఆధార్‌సెంటర్‌లు నిర్వహించారు. దానితో వ్యక్తి యొక్క సమాచారం ఆన్‌లైన్ చేయడంలో అనేక పొరపాట్లు జరిగి నేటికి అదేతప్పును ఆధార్‌కార్డులో కొనసాగుతున్నాయి. దాని వలన ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా రైతుల రికార్డులను ఆన్‌లైన్ చేసినప్పుడు, రేషన్‌కార్డులను ఆన్‌లైన్ చేసినప్పుడు అనేక తప్పులు దొర్లినవి. ప్రజలకు సంబంధించి ప్రారంభించే ప్రతి ప్రాజెక్టులోను ఆన్‌లైన్ చేయుటకు అవగాహన ఉన్న నిపుణులను నియమించి తగినంత సమయం కేటాయిస్తే తప్పులు దొర్లవని, నిర్లక్ష్యం వహించిన వారిని బాధ్యులను చేస్తామని, తగినమైన ప్రకటనలు చేయడం ద్వారా ప్రభుత్వం ఆశించిన ఫలితాలు రావడం జరుగుతుంది. అంతే కానీ సర్వే అనంతరం హడ్రీబుడ్రీగా ఆన్‌లైన్ విధానం నిర్వహిస్తే యధాతధంగా తప్పులు దొర్లి ప్రజలు మరలా రోడెక్కి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగాల్సి వస్తుంది.

# భక్తులతో కిక్కిరిసిన భద్రాద్రి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు.కార్తీక మాసం కావడం ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం చేరుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు కోటి రామస్వరూప్ భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం, శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనాన్ని పూర్తి చేసుకున్న భక్తులు కొందరు పర్ణశాల, పాపికొండల విహార యాత్రకు పయనమయ్యారు.

# శ్రీనివాస్‌రెడ్డి కవిత్వం శంకారావం సమాజాన్ని చైతన్యపరుస్తుంది

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్,నవంబర్10,(ప్రభాతవార్త):




మహబూబాబాద్ పట్టణానికి చెందిన రచయిత, కవి, సాహిత్య, సామాజిక విశ్లేషకులు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి రచించిన శంకారావం కవితా సంపుటి సమాజాన్ని చైతన్యపరిచే విధంగా ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం శ్రీనివాసరెడ్డి రచించిన శంకారావం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి కవిత్వాలు సమాజంలోని సమకాలిన సామాజిక పరిస్థితులను తులనాత్మక విశ్లేషణతో కూడుకొని ఉందన్నారు. శంకారావం కవిత్వం చెడుపై మంచి చేసే పోరాటానికి దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిక్కి కృష్ణ, వైయస్ఆర్ శర్మ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, కొటూరి మానవతారాయి, ప్రిన్సిపల్ శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటరెడ్డి, సోమేశ్వరాచారి, సంకెపల్లి కీర్తనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామ్మూర్తినాయక్

మరిపెడ,నవంబర్10,(ప్రభాతవార్త):



మరిపెడ మండలంలోని ఉల్లెపల్లి శివారు భూక్యతండాకు చెందిన భూక్య రామ్మూర్తినాయక్ మహబూబాబాద్ జిల్లా ఎల్‌హెచ్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్యనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్, గుగులోతు హరినాయక్, బోడ లక్ష్మణ్‌నాయక్, గుగులోతు వెంకట్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు చందులాల్‌నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బంజారా భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేవిధంగా గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాడుతామన్నారు. లంబాడజాతి అభివృద్ధి కొరకు ఎల్‌హెచ్‌పిఎస్ సంఘాన్ని గ్రామస్థాయిలో పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి**

బయ్యారం,నవంబర్10,(ప్రభాతవార్త):

సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో గంగరబోయిన రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పార్టీ శతాబ్ది ఉత్సవాలను వాడవాడల, గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పేద ప్రజల సమస్యలపై, మతోన్మాదులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అంతటా పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, కళింగరెడ్డి, మందనపు రాజు, మేకరబోయిన శ్రీను, బిచ్చ వీరన్న, కాంతి, శ్రీను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# సమగ్ర కులగణన, ఇంటింటి సర్వేలో కలెక్టర్ తనిఖీలు

మహబూబాబాద్ టౌన్,నవంబర్10,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన, సమగ్ర ఇంటింటి సర్వే జరుతున్న తీరును ఆదివారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సందర్శించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కంకరబోర్డ్‌లో ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా వివరాలు సేకరించాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఆర్.ఐ కృష్ణప్రసాద్ ఉన్నారు.

# టిజిపిఏ నూతన కమిటీ ఎన్నిక

**-చైర్మన్‌గా ఎడెల్లి వెంకటేష్**

మరిపెడ,నవంబర్10,(ప్రభాతవార్త):



టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, జూనియర్ కళాశాల నర్సింహులపేట, మరిపెడ పేరెంట్స్ అసోసియేషన్‌కమిటీ 2024-25 ఎన్నుకున్నట్లు తెలిపారు. చైర్మన్‌గా మరిపెడకు చెందిన ఎడెల్లి వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికకాగా వైస్‌చైర్మన్‌గా బాషిపంగు సైదులు, కార్యదర్శి భాషిపంగు రమాదేవి, కోశాధికారి భాషిపంగు మైబూబా, సహ కార్యదర్శిగా జిన్నా లావణ్య, గౌరవ సలహాదారులుగా ఇల్లబెల్లి ఆనంద్, ఎలకపెల్లి రాంబాబు, భాషిపంగు అంజమ్మ, బొల్ల రమేష్, మహేష్, శ్రీరాములను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులందరు పాఠశాల అభివృద్ధి కోసం పిల్లల యొక్క మౌళిక సదుపాయాల కోసం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పనిచేస్తామని, పాఠశాలకు ఎటువంటి సమస్య వచ్చిన ముందుండి అందరితో కలిసి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విలేజ్ పోలీస్ ఆఫీసర్‌ల నియామకం

కురవి,నవంబర్10,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు కురవి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు గ్రామ పోలీస్ ఆఫీసర్‌లను నియమించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఎవరైనా అధికారులమంటూ వచ్చి బ్యాంకు వివరాలు, ఓటిపిలు అడిగితే చెప్పకూడదన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

# నేడు మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే

గార్ల, నవంబర్10 (ప్రభాతవార్త):

మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో సొసైటిచైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా, మండలపార్టీ నాయకులు, మండల అధికారులతో కలిసి సోమవారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రారంభించనున్నారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలోని విద్యుత్‌సబ్‌స్టేషన్ ఉదయం 9గం.లకు పున:ప్రారంభించనున్నారు. గం.9:30లకు సత్యనారాయణపురం గ్రామంలో ధాన్యకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని, 10 గంటలకు ముల్కనూరు సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, గం.10:30లకు మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రహరిగోడ నిర్మాణానికి శంకుస్థాపన, 11గం.లకు కొత్తపోచారంలో అంతర్గత సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, 12గం.లకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ చేయనున్నారని పెర్కొన్నారు. అనంతరం స్థానిక వర్తకసంఘ భవన్‌లో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారని ఆయన పెర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యూత్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, ప్రతిఒక్కరు విధిగా సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

# సమగ్ర ఇంటింటా సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**జెడ్పి సీఈవో పురుషోత్తం**

మరిపెడ,నవంబర్10,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని మహబూబాబాద్ జెడ్పీసీఈవో పురుషోత్తం ఆదేశించారు. మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీరామవిలాస్ కాలనీలో 7వ వార్డులో జరుగుతున్న ఇంటింటా సర్వేను తహశీల్దారు దొడ్డారపు సైదులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం నింపేటప్పుడు అన్ని ప్రశ్నలకు తప్పనిసరిగా సమాదానాలు వ్రాయాలన్నారు. సమగ్ర కుటుంబ వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు తెలియనివ్వరాదని స్పష్టం చేశారు. సర్వేలో ఏమైనా ఇబ్బందులుంటే సూపర్‌వైజర్‌లకు, ప్రత్యేక అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో అన్ని వివరాలు సేకరించి నమోదు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అక్రమాలకు తావివ్వొద్దని హెచ్చరించారు. వారి వెంట ఎన్యూమరేటర్ లింగాల మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# నేటి నుండి మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు నిలిపివేత

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్10,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో నేటి నుండి పత్తికొనుగోళ్ల నిలిపివేస్తున్నట్లు ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్వహకులు తెలిపారు. సిసిఐ వారు ఎల్1, ఎల్2,ఎల్3 పేరుతో మిల్లులను, కఠిన నిబంధనల పేరుతో రైతులను పత్తి ఖరీదులో ఇబ్బందులకు గురిచేస్తున్నందున ఈ నెల 11 నుండి నిలిపివేస్తూ మరల తెలిపే వరకు పత్తి అమ్మకానికి జిన్నింగ్ మిల్లులకు, మార్కెట్ యార్డుకు పత్తి తీసుకరాకూడదని తెలిపారు.

# నేటి ప్రజావాణి రద్దు

మహబూబాబాద్,నవంబర్10,(ప్రభాతవార్త):

జిల్లా కలెక్టరేట్‌లో నేడు నిర్వహించనున్న ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ, కుల సర్వే, సమగ్ర ఇంటింటి సర్వే సందర్భంగా ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజలు సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి రద్దు చేసినందున ధరఖాస్తులు అందించేందుకు ప్రజలు గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

# ఎల్‌హెచ్‌పిఎస్ మానుకోట పట్టణ అధ్యక్షునిగా రవినాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్10,(ప్రభాతవార్త):



లంబాడ హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ పట్టణ అధ్యక్షునిగా మూడు రవినాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోతు చందులాల్‌నాయక్, వెంకట్‌నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్యనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్, గుగులోతు హరినాయక్, బోడ లక్ష్మణ్‌నాయక్, గుగులోతు వెంకట్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు చందులాల్‌నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో ఎల్‌హెచ్‌పిఎస్ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు.

# నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటుచేయాలి

నెల్లికుదురు, నవంబర్ 10,(ప్రభాతవార్త)



నాయిబ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర కార్పోరేషన్ ఏర్పాటుచేసి, సంఘం బలోపేతానికి ప్రత్యేక బడ్జెట్‌తోపాటు కార్పోరేషన్ ఛైర్మెన్ నియామకం చేపట్టాలని మహబాద్ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయిబ్రాహ్మణ సంఘంను ఏర్పాటే చేయడంతోపాటు ఛైర్మెన్‌గా సదాశివమ్మాయిని ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

నర్సింహులపేట,నవంబర్ 10,(ప్రభాతవార్త)



ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల అవగాహణ రోజులో బాగంగా ఆదివారం మండల కేంద్రంలో తొర్రూరు ఆర్డీఓ గణేష్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ... 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తహశీల్దార్ చప్పిడి నాగరాజు, డిప్యుటి తహశీల్దార్ సంజీవ,ఎంపిఓ యాకయ్య,ఆర్ఐ అఖిల్, కార్యదర్శి వెంకటేశ్వర్లు,బిఎల్ఓలు లలిత,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను సకాలంలో పూర్తి చేయాలి

నర్సింహులపేట,నవంబర్ 10,(ప్రభాతవార్త)



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను కాలపరిమితిలోపు పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సిఈఓ పురుషోత్తమ్,తొర్రూరు ఆర్డీఓ గణేష్ అన్నారు.ఆదివారం మండలంలోని నిర్వహిస్తున్న కుటుంబ సర్వే పర్యవేక్షణలో బాగంగా మండల కేంద్రంతోపాటు మండలంలోని రామన్నగూడెం,ముంగిమడుగు గ్రామాల్లో ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ...ఫారంలో పొందుపర్చిన ప్రతి సమాచారాన్ని పూర్తి సమాచారాన్ని నింపాలని,వివరాలను ప్రతి కుటుంబం నుండి సేకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,ఎంపిఓ కిన్నెర యాకయ్య,డిప్యుటి తహశీల్దార్ సంజీవ,ఆర్ఐ అఖిల్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను పరిశీలించిన ఆర్డీఓ

చిన్నగూడూరు,నవంబర్10,(ప్రభాతవార్త)

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ, కులగణన సర్వే జరుగుతున్న తీరును ఆదివారం తొర్రూరు ఆర్డీవో గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేకోసం వస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ మేరకు ఆర్డీవో ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆర్డీవో వెంట తహశీల్దారు మహబూబ్‌అలీ ఉన్నారు.



# ఎంసిపిఐ మండల కన్వీనర్‌గా వెంకన్న

ఇనుగుర్తి,నవంబర్ 10,(ప్రభాతవార్త)



ఎంసిపిఐ మండల కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన బండారి వెంకన్నను నియమించినట్లు ఎంసిపిఐ జిల్లా నాయకులు మద్రిపల్లి మొగిలి, జాటోతు బిచ్యానాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీలో క్రియాశీలకంగా పాల్గొంటున్న వెంకన్నను మండలానికి కన్వీనర్‌గా రాష్ట్రపార్టీ సూచనల మేరకు నియమించామని,మండలంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తారనే దీమాతో అవకాశం కల్పించామన్నారు.

# ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు

నెల్లికుదురు, నవంబర్ 10,(ప్రభాతవార్త)



మండలంలోని మేచరాజుపల్లి గ్రామ శివారు ప్రభుత్వ భూమి మల్లన్నగుట్ట నుండి ఏలాంటి అనుమతులు లేకుండా యంత్రాల సహాయంతో ట్రాక్టర్ల ద్వార ఎర్రమట్టి తవ్వకాలు చేపడుతున్నారని, తమ గొర్లకు మేతకోసం ఉపయోగపడే గుట్ట తవ్వకాలతో మేతలేకుండా పోతుందని, రెవిన్యు అధికారులు స్పందించి మల్లన్నగుట్ట అన్యాక్రాంతం కాకుండా చూడాలని గొర్ల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వాగ్దానాలు నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, నవంబర్ 10, (ప్రభాతవార్త)



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారని బిజెపి సభ్యత్వ నమోదు ఇంచార్జి డాక్టర్ కంబంపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో పార్టీ కార్యాలయంలో ఆదివారం బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తుందన్నారు. గ్రామగ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరను అందించడమే కేంద్ర ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు. ఆయుష్మాన్‌భారత్, రేషన్ బియ్యం 60 ఏళ్ల నిండిన వారికి పదిలక్షల ఇన్సూరెన్స్, పేద ప్రజల పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్నటువంటి పథకాలు దేశప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బూసాని రమేష్, అన్నలింగన్న, కొత్తూరు రమేష్, బాల్నె జగన్, పంజాల శ్రీరామ్, వేములనూరి శ్రావణ్, వనపర్తి మల్లయ్య, దామెరుప్పుల శేఖర్, తుత్తురు రమేష్, వేమునూరి శ్రావణ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువులు పంపిణీ

అశ్వాపురం, నవంబర్ 10, (ప్రభాతవార్త).

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సిఐ జి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అశ్వాపురం మేజర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. వాటిలో బియ్యం, మంచి నూనె, పంచదార, టీ పొడి, కారం, పసుపు, చింతపండు, కందిపప్పు వున్నాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవల వలన ప్రజల ఆరోగ్యంగా వున్నారని అ న్నారు. నిత్యా వసర వస్తువులు అందజేసినందుకు పంచాయతీ కార్మికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు తిరుపతిరావు, రవ్వు ఫ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, లక్ష్మణరావు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# జాప్యం లేకుండా సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి

-మండలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

చెన్నారావుపేట, నవంబర్ 10, (ప్రభాతవార్త)



ఎన్యూమరేటర్లు ఏమాత్రం జాప్యం చేయకుండా సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి అన్నారు. కలెక్టర్ ఆదివారం మండలంలోని ఖాదర్‌పేట, అమీనాబాద్ గ్రామాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటి సర్వే ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు. అలాగే ఇంటి తలుపులపై అంటించిన స్టిక్కర్లను పరిశీలించి సర్వే చేస్తున్న సిబ్బందితో చర్చించారు. ప్రభుత్వం జారిచేసిన ఆదేశాల మేరకు సర్వే కొనసాగించాలన్నారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబం తప్పిపోకుండా సిబ్బంది జాగ్రత్త పడాలన్నారు. ప్రజలతో కలిసి సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ వివరాలు తీసుకోవాలన్నారు. సర్వేలో ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇంటి తలుపులు వేసి ఉన్నట్లయితే మరో రోజు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. సర్వే పూర్తి అయ్యేంత వరకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. దీనిపై మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రోజువారి నివేదికను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసీఈవో రాంరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవిందరాజన్, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, ఎంపివో శ్రీధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మధ్య దళారుల వద్ద మోసపోవద్దు

దుగ్గొండి, నవంబర్ 10, (ప్రభాతవార్త)

రైతులు ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద సరుకులను విక్రయిస్తే మోసాలు జరుగుతాయని సొసైటి ఛైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని తిమ్మంపేట, నాచినపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో ఆదివారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికంగా అవుతాయన్నారు. నాణ్యమైన సరుకులకు మద్దతు ధర ఉంటుందన్నారు. అందుబాటులో ఉన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. రైతుల సరుకులకు బోనస్ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుడిపెల్లి ధర్మారెడ్డి, డైరెక్టర్లు, శ్యాంసుందర్‌రెడ్డి, సూరావు సంజీవరావు, గోసంగి పురుషోత్తం, ముకిడె ప్రభాకర్, మేర్గు రాజు, హన్మకొండ లలిత బాబు, నరహరి సునిత, రాజ్‌కుమార్‌రెడ్డి, అజ్మీర సాంబయ్య, కోమాండ్ల సూరయ్య, మాజీ సర్పంచ్‌లు పెండ్యాల మమత రాజు, శ్రీరామోజు ప్రభాకర్, వేతన కార్యదర్శి సోమ ఒంకార్, సిబ్బంది సుధాకర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ బీసీ లు అందరికీ ఆర్టీసీ ఉద్యోగ అవకాశాలు కల్పించింది

## సద్వినియోగం చేసుకోండి.ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*నవంబర్ 10, ప్రభాతవార్త బాలసముద్రం*

:టీ జి ఎస్ ఆర్ టి సి, ఎస్సీ ఎస్టీ బీసీ లందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించిందని ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ కి మంచి పేరు తీసుకొచ్చి లాభాల బాటలో నడిపించాలని వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆర్టీసీ కార్మికులను కోరారు. హనుమకొండ లోని ఈఎంఆర్ కన్వెన్షన్ హాల్లో ఈరోజు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. సమావేశంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ మాట్లాడుతూ కార్మికులు ఎవరు జెలసీకి గురి కావద్దని, ఈర్ష్య అసూయాలతో ఉండవద్దని మీ సమస్యలను డిపో లో సీఐ, డీఎం స్థాయిలలో పరిష్కరించుకోవాలని అక్కడ కాని సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. విధులు సక్రమంగా నిర్వర్తించాలని, చెడు అలవాట్లు మానుకోవాలని, విలాసాలకు, మద్యపానానికి బానిస కావద్దని, దానివల్ల ఆర్థికంగా బాగా నష్టపోతారని అన్నారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని అశ్రద్ధ చేయవద్దని అన్నారు. ముఖ్యంగా లేడీ కండక్టర్లకు అభినందనలు తెలిపారు, వారు ఉదయాన్నే లేచి ఇంటి పని వంట పని చేసుకొని పిల్లల ను స్కూల్ లకు కాలేజీలకు పంపించి తిరిగి డిపోకు వచ్చి డ్యూటీ చేసి వెళ్లడం చాలా కష్టం అని, అయినా వారు చాలా కష్టపడుతున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వచ్చిన జీతం లో 50 పిల్లల చదువులకి ఖర్చవుతుందని అది గొప్ప విషయమని అన్నారు. . డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ మీకు సేవ చేసే భాగ్యం ఆర్టీసీ మాకు కల్పించిందని నేను కూడా ఆర్టీసీ కుటుంబ సభ్యుల్లో ఒకడిని అని అన్నారు. మహాలక్ష్మి పథకం నష్టాలలో ఉన్న ఆర్టీసీని లాభాల బాటలో తీసుకు వచ్చిందని అయితే పథకం మొదట అమలు చేసేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని సరైన స్టాప్ లేక, బస్సులు లేక ప్రయాణికులందరూ ఎక్కువగా ప్రయాణించడంతో క్రిక్కిరిసిన జనంతో కండక్టర్లు డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డ మాట వాస్తవమేనని, కానీ క్రమిపీ ఇప్పుడు కొంత ఇబ్బంది తగ్గిందని అన్నారు. మహిళా కండక్టర్లు బస్సులలో ఎక్కువమంది ప్రయాణికులు ప్రయాణించడంతో వారందరికీ ఓపికతో టికెట్లు ఇస్తూ విధులు నిర్వహించడం చాలా కష్టమే అయినా చక్కటి పర్ఫామెన్స్ తో విధులు నిర్వహిస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కమిట్మెంట్తో ఉద్యోగాలు నిర్వహించాలని సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. లక్ష లక్ష్యం కోసం అధిక ఆదాయాన్ని తీసుకురావాలని సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అయితే



వరంగల్ రీజియన్కు నూతనంగా వచ్చిన రీజినల్ మేనేజర్ డి విజయభాను వచ్చి నాలుగు నెలలే అవుతున్నా మంచి ఆలోచనతో ఆర్టీసీని ముందుకు నడిపిస్తున్నారని దానిలో భాగంగా గతంలో టీమ్స్ మిషన్లు సమస్య ఉండేదని దారిలో కొన్నిచోట్ల మిషన్లు మొరాయించి ఇబ్బంది కలిగించాయని కానీ రీజనల్ మేనేజర్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని టెక్నీషియన్ తో మాట్లాడి రూట్లో టీమ్స్ మిషన్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రణాళిక రూపొందించి అమలు చేశారని అన్నారు. అలాగే లక్ష్య లక్ష్యం టార్గెట్ రీచ్ అవ్వడం కోసం రీజినల్ మేనేజర్ గారు మంచి చొరవ చూపి కార్మికులకు మోటివేషన్ చేయించడం జరిగిందని అన్నారు. . డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు మెకానికల్ మాట్లాడుతూ ఆర్టీసీ 100 కోట్లు తో సొంతంగా ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేస్తుందని త్వరలో రాబోతున్నాయి అని అన్నారు .మైండ్ ఫ్రెష్ గా ఉండుటకు ధ్యానం మెడిటేషన్ చేయాలని చెడు అలవాట్లకు గురికాకుండా ఆధ్యాత్మిక వైపు కొనసాగాలని ఆ విధంగా చేస్తే జీవితంలో ఎటువంటి ఒడిదలుకులు రావని ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతారని అన్నారు. వరంగల్ 2 డిపో మేనేజర్ జోష్నా మాట్లాడుతూ మనం చేసే ఆటిట్యూడ్ని బట్టి మన ప్రవర్తన బట్టి గౌరవం ఉంటుందని కాబట్టి అందరూ మంచిగా ఉద్యోగాలు చేసుకొని కుటుంబాన్ని పోషించాలని ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 2 డిపో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న గారు, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మురళీ దర్శన్ గారు, రాష్ట్ర చైర్మన్ రాజయ్య నాయక్ గారు, రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ గారు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం శేఖర్ గారు, కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి, రీజినల్ చీఫ్ అడ్వైజర్ వీరన్న గారు, మరో చీఫ్ అడ్వైజర్ కే ఎల్లయ్య గారు, రీజనల్ చైర్మన్ యు ఆర్ కృష్ణ గారు, రీజినల్ ప్రెసిడెంట్ జి దేవేందర్ గారు, రీజినల్ కార్యదర్శి కే నాగయ్య గారు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ సంతోష్ కుమార్ గారు, ఈ ఆర్ ప్రసాద్ ప్రోగ్రాం కన్వీనర్, మూడు రమేష్, రీజినల్ ట్రెజరర్ దయానా గ్రేస్ వీర తదితరులతోపాటు వరంగల్ రీజియన్ లోని తొమ్మిది డిపోల నుండి సుమారు 200 మంది హాజరయ్యారు

# బహుమతి ప్రధానోత్సవం చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో జరిగిన 70వ అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నారాయణ రాజేందర్ రెడ్డి హాజరై బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ 71 అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో నిర్వహించారు ఈ ఛాంపియన్షిప్ కి తెలంగాణ ఉమ్మడి పది జిల్లాలకు చెందిన బాల బాలికల సీనియర్ క్రీడాకారుల జట్లు పాల్గొన్నాయి మూడు రోజులుగా నిర్వహించిన ఈ ఛాంపియన్ షిప్ లో ఫైనల్ మ్యాచుల్లో రంగారెడ్డి హైదరాబాద్ జట్టులో తలపడగా రంగారెడ్డి జట్టు బాలుర విభాగంలో ప్రథమ బహుమతి హైదరాబాద్ ద్వితీయ బహుమతి వరంగల్ జట్టు తృతీయ బహుమతిని సాధించింది బాలికల విభాగంలో ప్రథమ బహుమతిని వరంగల్ , ద్వితీయ బహుమతి ఖమ్మం జిల్లా జట్లు విజేతలుగా నిలిచారు విజేతల గురించిన ఈ గంటలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి స్టేట్ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు సెక్రటరీ రమణ ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్



ప్రెసిడెంట్ రవీందర్రావు వరంగల్ జిల్లా సెక్రటరీ వీరన్న తో పాటు వివిధ జిల్లాల నుండి విచ్చేసిన సెక్రటరీలు ప్రెసిడెంట్లు అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజీజ్ ఖాన్ టోర్నమెంట్ నిర్వాహన కమిటీ సభ్యులు భద్రన్న కొమరన్న అయోధ్య ప్రసాద్ రావు ఈశ్వర్ కుమార్ తోపాటు వివిధ జిల్లాల నుండి విచ్చేసినటువంటి క్రీడాకారులు క్రీడాభిమానులు యొక్క అంతర్రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ని దిగ్విజయంగా ముగించారు




# విశ్వవిద్యాలయాల అభివృద్ధిని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

*ఎడ్యుకేషన్ కేయూ ప్రభాతవార్త 10*

:కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్య రంగాన్ని ,విశ్వవిద్యాలయాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తూ పేద విద్యార్థులకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దూరం చేస్తున్నాయని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. విద్యార్థి అమరవీరుల స్మారక వారోత్సవాలను పురస్కరించుకొని "విప్లవ విద్యార్థి అమరవీరుల చిత్రపటాలకు పూలు వేసి ఘనంగా జోహార్లు" అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని విశ్వవిద్యాలయాల్లో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న పీజీ ,పీహెచ్.డి. పరిశోధక విద్యార్థులందరికీ ఫెలోషిప్స్ ఇవ్వకుండా మతం అనే మత్తుకు విద్యార్థులను బానిసలుగా మార్చు తున్నారని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పేద విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కుల గణన, హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో విద్యార్థులను, తెలంగాణ సమాజాన్ని మభ్యపెడుతున్నాడని తీవ్రంగా ఆక్షేపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 11 సంవత్సరాలు గా విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక పోస్టుల భర్తీ, అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించక పోవటంతో నాణ్యమైన పరిశోధనలు జరుగక,విద్యా ప్రమాణాల అభివృద్ధి కుంటుపడి విశ్వవిద్యాలయాలన్ని పూర్తి సంక్షోభంలో కూరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ఢిల్లీ మరియు ఖారగ్ పూర్ లాంటి కేంద్ర మరియు సాంకేతిక విశ్వవిద్యాలయాలన్నింటిని కుల, మతోన్మాదానికి అడ్డాలుగా మార్చి, పెంచి పోషించడంతో ఎంటెక్, పిహెచ్.డి లాంటి విద్య, ఉద్యోగ రిజర్వేషన్ అవకాశాలు అమలుకాక ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి విద్యార్థులంతా విప్లవ విద్యార్థి అమరవీరులైన జార్జిరెడ్డి ,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి ,కోలా శంకర్, దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య, రంగవల్లి, మారోజు వీరన్న ల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి విద్యారంగ సమస్యలపై, విద్యార్థుల హక్కుల కోసం,విద్యార్థులందరికీ ఉచితంగా నాణ్యతతో కూడిన సమాన శాస్త్రీయ విద్య, కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపన కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నాయకులు బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, శివ, గణేష్, అనూష, అఖిల, హేమ, స్వాతి, వెన్నెల ,మోనిక ,ప్రియాంక, అర్చన, నవ్య, శ్రీజ,లక్ష్మి, చైతన్య నిహారిక తదితరులు పాల్గొన్నారు




# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుశాయంపేట

*నవంబర్ 10 ప్రభాతవార్త*

:రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం శాయంపేట మండలంలోని నేరేడుపల్లి, హుస్సేన్ పల్లి, శాయంపేట, మాంధారిపేట, పెద్దకోడెపాక గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, ఏవో, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి,పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, బాసాని చంద్రప్రకాష్ ,సాదు నాగరాజు,జంగారెడ్డి, బాసాని శాంత, ఆకుతోట సమ్మిరెడ్డి, నిమ్మల రమేష్, అబ్బు ప్రకాష్ రెడ్డి, కుక్కల బిక్షపతి, వైనాల కుమారస్వామి, కొమ్ముల సదానందం పాల్గొన్నారు



# సెంట్రల్ లైటింగ్ పనులకు మోక్షం ఏది...?

**డివైడర్ పనులు**
**అసంపూర్తిగా వదిలేశారు**
**సెంట్రల్ లైటింగ్ పనులను**
**ప్రారంభించారు**
**మట్టి పోసి కందకాలుగా**
**మిగిలిన పనులు**
**హైవే అధికారులు కూడా**
**పట్టించుకోని వ్యవహారం**

*తాడ్వాయి,నవంబర్ 10, ప్రభాతవార్త:*

ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేందుకు సెంట్రల్ లైటింగ్ , డబుల్ రోడ్డు పనులు చేపట్టారు. పూర్తి కావొస్తున్న దశలో కాంట్రాక్టర్ పట్టించుకోలేదు. రోడ్డు నిర్మాణం అయితే ఒక వైపు పూర్తయింది. మరో వైపు అసంపూర్తిగానే చేశారు. డివైడర్ నిర్మాణం పూర్తి చేసి అందులో మట్టి కుప్పలు పోశారు. ఇటీవల కురిసిన వర్షాలకు మసీదు నుండి డివైడర్ అక్కడక్కడా



కొట్టుకు పోయింది. మట్టి కుప్పలు అదే విధంగా ఉన్నాయి. మేస్త్రీలు, కూలీలు మూటా ముల్లె సర్దుకొని వెళ్ళిపోయారు. సెంట్రల్ లైటింగ్ పూర్తవుతుందని ప్రయాణికులు ఎంతో ఆశించారు. కానీ కాంట్రాక్టర్ ఈ పనులను వదిలేసి వేరే పనులపై దృష్టి పెట్టాడు. హైవే అధికారులు కూడా తాడ్వాయిలోని సెంట్రల్ లైటింగ్ పనుల్లో ఏ మాత్రం కూడా దృష్టి సారించలేదు. హైవే రోడ్డు వేసి ప్రయాణికులకు హైమస్‌లైట్ల వెలుతురులో ప్రయాణికులు సౌకర్యం వస్తుందని అనుకున్నారు. ఇప్పటి వరకు లైట్ల వెలుతురు రాకపోవడంపై ప్రయాణికులు అసంపూర్తిని వ్యక్తం చేస్తున్నారు. పనుల కోసం అని ప్రభుత్వం కోట్లాది రూపాయలను మంజూరు చేసింది. కానీ విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు నిలిచిపోయాయి. రాత్రి పూట పట్టణాల నుండి తాడ్వాయి లో దిగిన ప్రయాణికులు చీకటిలో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టి నిధులు మంజూరు చేస్తే తాడ్వాయిలో హైమస్ లైట్లను ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మసీదు వద్ద నుండి అక్కడక్కడా పర్లాంగ్ దూరం వరకు డివైడర్ కొట్టుకుపోయి కందకాలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.



# అటవీశాఖలో తునికాకు బోనస్ గోల్ మాల్

**తాడ్వాయి మండలంలోనే లక్షల**
**బోనస్ చెల్లించాల్సి వుంది**
**పస్ర, మేడారం, కొడిసెల రేంజ్‌ల**
**పరిధిలో రూ. 10 కోట్లకు పైనే**
**తునికాకు కూలీల ఉసురు తీస్తున్న**
**ఉన్నతాధికారులు**
**ఇదిగో .. అదిగో అనే ధోరణిలో**
**రాష్ట్ర అధికారుల వ్యవహారం**
**ఆందోళనకు దిగుతామని సిపిఎం,**
**గిరిజన సంఘాల హెచ్చరిక**

*తాడ్వాయి,నవంబర్ 10, ప్రభాతవార్త:*

అటవీశాఖలో తునికాకు బోనస్ డబ్బులు గోల్ మాల్ అయినట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. ఎవరి చేతి వాటం జరిగిందో కాని ఆధార్ కార్డులు తారు మారు కావడం, అందువల్లే బోనస్ డబ్బులు ఆలస్యమైయ్యాయని అటవీశాఖలో కొందరు అంటున్నారు. ఆగస్టు, సెప్టెంబర్‌లో పలు మండలాల్లో మంత్రి చేతుల మీదుగా జిల్లా అటవీశాఖ అధికారి కొందరికి పంపిణీ చేశారు. ఈ క్రమంలో చాలా మంది కూలీల్లో ఆశలు పెరిగాయి. నెల తరువాత బదిలీలు జరిగాయి. ఇప్పుడు ఆ విషయాన్ని బయటకు రానియడం లేదు. కేవలం తాడ్వాయి మండలంలోనే లక్షల్లో బోనస్ డబ్బులు రావాలి. ఒకొక్క ఇంట్లో రూ. 50 వేల నుండి రూ. 2 లక్షల వరకు బోనస్ డబ్బులు వస్తాయి. మండల వ్యాప్తంగా చూసినట్లయితే రూ. 10 కోట్లకు పైనే ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం బోనస్ డబ్బులను గత ఏడాదే విడుదల చేసింది. అటవీశాఖలోనే జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి కేడర్ అధికారులు మల్లగుల్లాలు పడ్డారని విమర్శలు వస్తున్నాయి. అటవీశాఖలోనే క్రింది స్థాయి అధికారులు చెప్పకనే చెబుతున్నారు. ఇదిగో అదిగో అనకుండా కూలీలకు తునికాకు బోనస్ ఇచ్చినట్లయితే బావుండేదంటున్నారు. బోనస్ డబ్బులు రాకపోవడంతో జిల్లా అధికారి పై పలు అనుమాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరిని అడిగినా అటువైపుగానే చేతులు చూయిస్తున్నారు. అంతా హాస్యాస్పదంగా ఉందని అంటున్నారు. తునికాకు బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో కూలీలను కూడగట్టి మండల కేంద్రాల్లో అటవీశాఖ కార్యాలయాల ఎదుట ఆందోళనలకు దిగుతామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మ వెంకటరెడ్డి, జిల్లా గిరిజన సంఘం నాయకులు దుగ్గి చిరంజీవి, దాసరి కృష్ణ తదితరులు హెచ్చరించారు.



# ఐలాపూర్ గ్రామానికి తారు రోడ్డు నిర్మిచాలి

**సర్వే బహిష్కరణ**

*ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త*

ఐలాపూర్ గ్రామ పెద్ద మనుషుల ఆధ్వర్యం లో జనగణన కుటుంబ సర్వే నీ బహిస్కరిస్తూ మల్లెల లక్ష్మయ్య మాజీ సర్పంచ్ మాట్లాడుతు.. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా మా గ్రామానికి ఎలాంటి తారు రోడ్డు నిర్మించకపోవాటం గతంలో పాలించిన ప్రభుత్వాలకు ఇప్పుడు పాలిస్తున్నా ప్రభుత్వాలకు సిగ్గుసేటని, గిరివికాస పథకం ద్వారా బోర్లు దింపి 7 సంవత్సరాలు గడుస్తున్నా ఆ బోర్లకు మూడు తీగల కరెంట్ కరువైందని, కాబట్టి మా గ్రామానికి సరైన మోలిక సౌకర్యాలు కలిపించే వరకు ఈ కులగణన జనాభ సర్వేని జరగనివ్వమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పెద్ద మనుషులు కోడె సుధాకర్, చంద్రయ్య, మల్లేష్, బాలయ్య, వెంకటయ్య, పగిడయ్య, పేరెం టాలు, సరస్వాతి, పార్వతి, పాపక్క, సమ్మక్క, సావిత్రి, యూత్ నాగేష్, లక్ష్మినారాయణ, సధానందం, ఆదినారాయణ, ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.




## ములుగు వార్త



## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా బోడ రాములు

**నియామకానికి సహకరించిన రాష్ట్ర**
**జిల్లా నాయత్వానికి కృతజ్ఞతలు**

*ములుగు, నవంబర్ 10, ప్రభాతవార్త :*



ఎమ్మార్పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా బోడ రాములును రెండవ సారి ఏకగ్రీవంగా నియమించారు. గతంలో కూడా జిల్లా అధ్యక్షుడిగా విధులు సమర్ధవంతంగా నిర్వహించి మాదిగల హక్కుల కోసం పోరాటం చేశారు. ఆయనకు ఉన్న కార్యదక్షతను చూసిన రాష్ట్ర నాయత్వం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న, జాతీయ అధ్యక్షులు చింత బాబు, వర్కింగ్ ప్రసిడెంట్ దాసి మోహన్ లు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా బోడ రాములు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రెండో సారి నియమించినందుకు పేరు పేరున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యల నాగరాజు, కె. లక్ష్మినారాయణ, పుల్లూరి నర్సింగ రావు, గాజర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి**

*గోవిందరావుపేట, ప్రభాతవార్త*



రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో అలసత్వం తగదని అన్నారు ఇప్పటికే రైతులు తమ ధాన్యాన్ని గత వారం రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసుకొని ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దీంతో రైతులు ప్రభుత్వం ప్రకటించిన విధంగా అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బోనస్ వెంటనే చెల్లించాలని, దొడ్డుగా ఉన్నాయని పేరుతో కొర్రీలు పెట్టడం సబబు కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు తీగల ఆగి రెడ్డి ,కొట్టం కృష్ణారావు సామ చంద్రారెడ్డి ప కోటేశ్వరరావు, గుండు లెనిన్ ,గోపీచెట్టి ఐలయ్య, ఖ్యాతం సూర్యనారాయణ, అంబాల మురళి వంక నాగేష్ మహేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నఅరుణాచల క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం

**-క్షేత్రం వద్ద 1300 మందికి అన్నదానం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచలంలో ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో ఆలయంలో అరుణాచలేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలసంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమంలో భక్తులుపాల్గొన్నారు. సుమారు 1300ల మంది భక్తులకు అన్న ప్రసాదం అందించినట్లు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతున్న చిన్న అరుణాచల క్షేత్రంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు తన్మయానంతో పులకరించిపోయారు.

# ఇసుక బిల్లులు తక్షణమే మంజూరు చేయాలి

**ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా మూర్తి**

**ఆదివాసీల సొమ్ము దోచుకుంటే ఉద్యమిస్తాం**

**సీనరేజి స్థానిక పంచాయితీలకే కేటాయించాలి**



*వాజేడు, ప్రభాతవార్త.*

ఇసుక బిల్లులు తక్షణమే విడుదల చెయ్యాలని ఆదివాసి నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహా మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇసుక బిల్లులు గిరిజన సొసైటి లకు చేయడం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర తాత్సారం చేస్తోందని ప్రభుత్వం పైన ఆయన మండిపడ్డారు. ఆదివారం వాజేడు మండలం లోని ఇప్పగూడెం గ్రామం లో మండల అధ్యక్షులు మొడెం నాగరాజు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింహా మూర్తి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆదిలాబాద్ జిల్లాల్లో జరుగుతున్న ఇసుక క్వారీల ద్వారా ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు లబ్ది పొందుతూందని అన్నారు. కానీ గిరిజన ఇసుక సొసైటీ లకు మాత్రం రావాల్సిన బిల్లులు ఏళ్ళు గడుస్తున్నా ఇవ్వడం లేదన్నారు. 2021 నుండి ఇప్పటివరకు కొన్ని వేల కోట్ల రూపాయలు ఇసుక ద్వారా డీడీ ల రూపంలో ప్రభుత్వానికి సమకూరిందాన్నారు. పెసా చట్టం ద్వారా ఏజెన్సీ లోని లఘు ఖనిజాల నిర్వహణ అధికారం గిరిజనులకు ఉందన్నారు. కానీ ప్రభుత్వాలు గిరిజన ఇసుక సొసైటీ లకు రావాల్సిన వందల కోట్ల రూపాయలను తమ రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నట్లు పేర్కొన్నారు. గిరిజన సొసైటిల స్వయం ఉపాధిని ప్రభుత్వం దెబ్బతిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీలను ఏర్పాటు చేసుకొని ఇసుకను ప్రభుత్వానికి అమ్మే క్రమంలో లేబర్ ఖర్చులు, మెయింటెనెన్స్ ఖర్చులు, ఇతర ఖర్చులన్ని గిరిజన సొసైటిల మీద పడి తెచ్చిన అప్పులకు వడ్డీలు ఎక్కువ అవుతున్నాయని వెంకటాపురం, వాజేడు గిరిజన ఇసుక సొసైటి లు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇసుక క్వారీల వల్ల ఆదివాసీలకు ఇప్పటి వరకు ఒరిగింది ఏమి లేదన్నారు. ప్రభుత్వం, రేజింగ్ కాంట్రాక్టర్లు లబ్ది పొందుతున్నారని అన్నారు. రావాల్సిన బిల్లులు ఏళ్ళు గడిసిన రాకపోవడం తో అనేక ఆర్థిక సమస్యలు ఎదురు కుంటున్నట్లు ఆదివాసీలు వాపోతున్నారని తెలిపారు. టిజిఎంటిసి అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదని ఆదివాసీలు తమ గోడు వెళ్ళబుచ్చు తూ ఉన్నారని ఆయన అన్నారు. గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి స్వయం ఉపాధి కలిగించడానికి ఇసుక క్వారీల నిర్వహణ అనుమతులు ఇచ్చినప్పటికి ఆ లక్ష్యం మాత్రం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నెరవేరడం లేదన్నారు. గిరిజన ప్రాంత ఖనిజ సంపదను అప్పనంగా తీసుకెళ్తూ ఆదివాసీల నోట్లో ప్రభుత్వం మట్టి కొడుతోందన్నారు. ఆదివాసీలు గత నాలుగేళ్లుగా బిల్లులు రాక దగా పడ్డారని, ఈ ప్రభుత్వం కూడా ఆ విధానాన్నే కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఇసుక ద్వారా వచ్చే సీనరేజి నిధులను స్థానిక సంస్థలకు కేటాయించాలన్నారు. డి ఎంఎఫ్ టి ద్వారా నిధులన్నీ నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాల అభివృద్ధి కి కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇసుక ప్రభావిత ప్రాంతాల్లోనే ఆ నిధుల తో అభివృద్ధి చేయాలని అన్నారు. ఇసుక సొసైటీ లకు ఇచ్చే రేట్లు తక్కువ ఉన్నాయన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కిబిక్ మీటర్ కు 600 వందల రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పనంగా అర్ధ రూపాయి ఆదివాసీల చేతులో పెట్టి కోట్ల రూపాయిలు ప్రభుత్వం దోచుకుంటున్నట్లు విమర్శిచారు. లోప భూయిష్ట విధానాలతో ఆదివాసీలను ఎప్పుడు ఆర్థికంగా నిలబెడతారని నిలదీశారు. ఏళ్ల తరబడి ఉన్న బిల్లులను ప్రభుత్వం తక్షణమే మంజురు చేసి ఆదివాసీలను ఆదుకోవాలని కోరినారు. లేని పక్షంలో ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోరాటం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు మహేష్, గోపినాథ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పట్ల కార్మికుల ఆదరణ ఓర్వలేక అబద్ధపు ప్రచారాలు

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్10 :*

సింగరేణిలో ఏఐటీయూసీ యూనియన్‌పట్ల కార్మికులలో ఉన్న ఆదరణను ఓర్వలేకనే ఐఎన్‌టీయూసీ నాయకత్వం అబద్ధపు ప్రచారాలు చేస్తుందని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి కార్మికుల కోసం ఏఐటీయూసీ యూనియన్ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిందన్నారు. 1962లోనే దీపావళి బోనస్ ఏఐటీయూసీ సాధించిందన్నారు. సింగరేణి కార్మికులు ఏఐటీయూసీ యూనియన్‌ను తమ యూనియన్‌గా ఆదరిస్తూ తమవంతు సహకారంగా యూనియన్ చందా ఇస్తున్నారని అన్నారు. అదే ఆనవాయితీ ఇప్పటివరకు కూడా కొనసాగుతుందన్నారు. మణుగూరు ఏరియాలో ఐఎన్‌టీయూసీ నాయకులు మా ఆదరణను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్మికుల శ్రేయస్సే తమ యూనియన్ ధ్యేయమని ఆయన తెలిపారు.

## కాంట్రాక్టు వర్కర్లకు భీమాపథకం వర్తింపజేయాలి

**- ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఆంగోత్ మంగీలాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్10 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీగార్డులకు, కాంట్రాక్టు వర్కర్లకు, ఓబీవర్కర్లకు భీమా పథకం వర్తింపజేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఆంగోత్ మంగీలాల్ అన్నారు. ఆయన ఆదివారం స్థానిక జీఎం కార్యాలయం వద్ద జరిగిన కాంట్రాక్టు వర్కర్లు, సెక్యూరిటీగార్డుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల సింగరేణి యాజమాన్యం ప్రైవేటు బ్యాంకులతో ఒప్పందం చేసుకొని అమలులోకి తీసుకొచ్చిన ప్రమాదభీమా పథకం బయటప్రమాదాలకు, సహజ మరణాలకు, అంగవైకల్యానికి కూడా వర్తింపజేయాలని కోరారు.

## ఆర్యవైశ్యులు ఐక్యతతో ఉండాలి

**- మణుగూరు ఆర్యవైశ్య వనభోజన మహోత్సవంలో రాష్ట్రమహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్10 :*

ఆర్యవైశ్యులు ఐక్యతతో ముందుకు సాగాలని, రాజకీయ, వైద్యవిద్య తదితర అన్నిరంగాల్లో ముందుంటూ సమాజసేవకు పాటుపడాలని ఆర్యవైశ్య రాష్ట్రమహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం రథంగుట్ట వెన్నెల జలపాతం వద్ద నిర్వహించిన ఆర్యవైశ్య కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు సమాజసేవలో ముందుండాలని, మణుగూరు వరదబాదితులకు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 300 నిత్యావసర కిట్లు అందించామన్నారు. వాసవీక్లబ్ నుంచి అన్నివర్గాల ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు దారా రమేష్, జిల్లా గౌరవఅధ్యక్షురాలు పెండ్యాల రాజ్యలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు ఉమ, జిల్లా నాయకులు నగేష్, కత్తి రాము, కోలేటి భవానీశంకర్, చిత్తలూరి రమేష్, బండారి నర్సింహారావు, విశ్వనాదగుప్త, స్వరాజ్యరావు, సందీప్, వెంకన్న, చిన్నమస్తాన్, గాదంశెట్టి సుబ్రహమణ్యం, వందనపు వాసు, చిట్టూరి శేషుబాబు, దింటకుర్తి బ్రహ్మయ్య, కేసా రాజేంద్రప్రసాద్, అంజలి, ఇందుమతి, బాణు తదితరులు పాల్గొన్నారు.

## అంతరాలు లేని సమాజం కోసం ఉద్యమిద్దాం

*అశ్వాపురం, నవంబర్ 10, ప్రభాతవార్త.*

వ్యవ స్థలో అంతరాలు లేని సమాజం కోసం యువత ఉద్యమిం చాలని సిపిఐ మండల కార్యదర్శి అనంత నేని సురే ష్ పిలుపు నిచ్చారు ఆదివారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో రెడ్డిబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన ఏఐవైఎఫ్ మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. యువతలో చీలికలు తెచ్చి పబ్బం గడపాలనే మోడీ విధానాలను యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐవైఎఫ్ మండలం నాయకులు పర్షిక రాజా, లంకెల శ్రావణ్, శ్రీకాంత్, లక్ష్మణ్, అన్వేష్, పాల్గొన్నారు.




## నేడు జిల్లాకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాక

*ములుగు జిల్లా ప్రభాత వార్త,*



ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమము పై అధికారులతో కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ విషయం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. అలాగే నేడు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తామని తెలియజేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులతో సమావేశం ముగిసిన అనంతరం వెంకటాపూర్ మండలంలోని నందిపహాడ్ గ్రామమును సందర్శించి తదనంతరం ములుగు చేరుకొని, భూపాలపల్లి జిల్లాకు బయలుదేరుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించనున్న సమీక్ష సమావేశంనకు ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులందరూ సంబంధిత సమాచారంతో పాటు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

## నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్10 :*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మణుగూరు, బూర్గంపాడు మండలాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామంలో ఉదయం 9గంటలకు, సమితిసింగారం గ్రామంలో 9.30గంటలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. అనంతరం బూర్గంపాడు మండలంలో 11.30 గంటలకు తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలు నందు మైనార్టీడే కార్యక్రమంలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం సారపాకలో 12గంటలకు మైనార్టీడే కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బాలవెలుగుకు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్10 :*

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందజేసేందుకు ఏడాదిపాటు కోడిగుడ్లను సమకూర్చనున్నట్లు లయన్స్‌క్లబ్ సభ్యులు కె.చంద్రమోహన్ తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు కోడిగుడ్లు, పండ్లు అందజేశారు. లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్యప్రకాష్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, యాదగిరి, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన పీఎంహెచ్ హాస్టల్ వర్కర్లు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్10 :*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన సంక్షేమశాఖ పోస్టుమెట్రిక్ పీఎంహెచ్ హాస్టల్‌వర్కర్లు కలిసి వినతిపత్రం అందజేశారు. 22నెలల పెండింగ్ వేతనాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్థికశాఖ మంత్రితో మాట్లాడి పెండింగ్ వేతనాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీనిచ్చినట్లు వారు తెలిపారు. సత్రపల్లి సాంబశివరావు, స్వరూప, భద్రమ్మ, దుర్గ, ఆదిలక్ష్మి, సరోజిని, సీత, మానస, శారద, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి ప్రణాళికల రూపకల్పనకు కుల సమగ్ర సర్వే ఉపయోగపడుతుంది

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ**



**ప్రభాతవార్త ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి ప్రగతి ప్రణాళికల రూపకల్పనకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం రేగొండ మండలం, తిరుమలగిరి గ్రామంలో కూర్మాచలం వెంకటేశ్వర్లు కుటుంబ సమాచార సేకరణ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామంలో మొత్తం 1185 గృహాలున్నాయని, 7 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి 7 మంది సర్వే సిబ్బందిని, 7 మంది సూపర్ వైజర్లు ను నియమించినట్లు తెలిపారు. సర్వేలో ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాను ఎంట్రీ చేసేందుకు 65 మంది డేటా ఎంట్రీ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. సర్వే మెటీరియల్ పటిష్ఠ భద్రతకై ట్రంక్ పెట్టెల్లో భద్రపరచాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ నమోదు చాలా సీక్రెట్ గా జరగాలని, నమోదు చేసే సమయంలో ఇతరులను అనుమతించొద్దని పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. సర్వే టైం బాండ్ ప్రోగ్రామని వేగం పెంచాలని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమగ్రాభివృద్ధికి తొలి మెట్టు అని, దీని ద్వారా ఆరులైన ప్రజలకు ఏది అవసరమో, ఎలా అమలు చేయాలనే అంశాలపై ప్రణాళికలు రూపకల్పన జరుగుతుందని అన్నారు. ప్రణాళికలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని ప్రజలు సర్వే సిబ్బందికి కుటుంబ సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో కుటుం బాల వారీగా ప్రజల ఆర్థిక స్థితిగతులు తదితర అంశాలన్నింటినీ సమగ్రంగా సేకరించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఎంతో ఆలోచన చేసి ప్రతిష్ఠాత్మకంగా సర్వే చేపట్టినట్లు తెలిపారు. జిల్లా తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని 242 గ్రామపంచాయతీలు, ఒక మున్సిపాలిటీలో ముమ్మరంగా సర్వే జరుగుతున్నట్లు తెలిపారు. కుటుంబాల వారీగా ఇళ్లను గుర్తించి స్టిక్కర్ వేశారని, 8వ తేదీ రానున్న 15 రోజుల పాటు జరుగనున్న సర్వేలో ప్రజల వివరాలు సేకరిస్తామని అన్నారు. సర్వే నిర్వహణ తీరును సూపర్ వైజర్లు, మండల నోడల్ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారి పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్ రోజుకు పది ఇళ్లను సర్వే చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. సర్వే కొరకు 150 కుటుంబాలను ఒక ఎన్యుమరేషన్ బ్లాకుగా కేటాయించామని తెలిపారు. సర్వేకు ముందు రోజు ఆయా గ్రామాలు, వార్డులలో ప్రజలకు సమాచారం చేరవేస్తున్నామని అన్నారు. ఎన్యుమరేటరుకు క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా సర్వే కిట్లు అందించామని బుక్ లెట్ లో ఇచ్చిన కోడ్స్ నమోదులో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా వ్రాయాలని సూచించారు. రోజువారీగా జరిగిన సర్వే వివరాలను ఎంపీడీఓ కార్యాలయంలో ఆన్లైన్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి మండలానికి అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన వివరాలను ఇతరులెవరికీ ఇవ్వమని, ఆధారాలు చూపించాలని, ఎన్యుమరేటర్లు ప్రజలు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తారని ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారమందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాసరావు, తహసిల్దారు శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సూపర్ వైజర్ రజాక్, ఎన్యూమరేటర్ శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లలోనే మోరీల నిర్మాణం

**- నాసిరకం పైపులతో మోరీ నిర్మిస్తున్న వైనం**

**- కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన ఆర్అండ్‌బి అధికారులు**

**- ఆర్అండ్‌బి కనుసైగల్లోనే నాసిరక పనులు**





**బయ్యారం, నవంబర్10, ప్రభాతవార్త:** బయ్యారం మండలంలోని శోక్లతండా నుండి బయ్యారం మెయిన్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణలో భాగంగా నీళ్లలోనే నాసిరకమైన మోరీలు వేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పెత్తాళ్లగడ్డ నుండి బయ్యారం మధ్యలో నిర్మించే రోడ్డులో మూడు పైప్‌లైన్ల మోరీ నిర్మాణ పనుల్లో గుత్తేదారు నాసిరకం సిమెంట్, కాంక్రీటు, స్టోన్‌డస్ట్‌తో పనులు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పాత మోరీల స్థానంలో కొత్త మోరీలు వేసి గుంతలో నీరు తీయకుండానే నీటిలోనే నిర్మాణాలు చేస్తున్నారు. మొదటగా సిమెంట్, కంకర, ఇసుక రాడ్లు కలిపి బెస్‌మెంట్‌లాగా నిర్మించి ఆది పూర్తిగా ఆరిన తర్వాత దానిపై మోరీల నిర్మాణం చేపట్టాలి కాని ఇక్కడ దీనికి విరుద్ధంగా పనులు చేపడుతున్నారు. ఆర్అండ్‌బి అధికారులు, కాంట్రాక్టర్ల చీకటి ఒప్పందాలతో నాణ్యతా లోపించిన నిర్మాణాలు, నాసిరకం మోరీలు, సిమెంట్, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే అవి ఎంతకాలం ఉంటాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాలువలో నీళ్ల తీయకుండా ఇప్పటికిప్పుడు హడావిడిగా పనులు చేపట్టడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్ అండ్ బి ఏఈ అనిల్ వివరణకై ఫోన్ చేయగా ఫోన్ ఎత్తకపోవడం గమనార్హం.

# నష్టపరిహారం.. పునరావాసం

**నిర్వాసితుల పట్ల స్పందించాలి**

**భూపాలపల్లి, నవంబర్10, ప్రభాతవార్త:** తమకు హక్కు పత్రాలు ఉన్నప్పటికి చెందిన ఎటువంటి సమాచారం లేకుండా లాక్కుని ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించినందున పేదలమైన మాకు నష్టపరిహారంతో పాటు పునరావాసం కల్పించాలని నిర్వాసితులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు కోరుతున్నారు. భూపాలపల్లి మండలం కొంపల్లి శివారులోని సర్వేనెంబర్ 141/1 నుండి 141/79 వరకు గల భూములలో గత 40 సంవత్సరాల నుండి 123 మంది సుమారు 30 ఎకరాల స్థలంలో లావణి పట్టా, రిజిస్ట్రేషన్ దస్తావేజులు, ఫైసల పట్టిలో నాజీం జమాబందిలో రికార్డు అయి ఉన్నాయన్నారు. అట్టి భూములలో 40 ఏళ్ల నుండి ఖాస్తులో ఉండి పంటలు వేయటం జరిగిందని, 30 ఎకరాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన వారు అధికంగా ఉన్నామని తెలిపారు. అట్టి భూములలో గత 30 ఏళ్ల క్రితం మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ మోఖా పరిశీలన చేసి పంటల వివరాలను సేకరించారని, ఆ సమయంలో తాము పంటలు వేసుకొని సాగుచేసుకున్నట్లు గుర్తించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఏర్పాటు చేసిన అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందని, ఇందుకు అవసరమైన ప్రభుత్వ భూమిని సేకరించాలని రెవిన్యూ శాఖను ఆదేశించగా అప్పటి అధికారులు సర్వేనెంబర్ 141లో గల భూమి అనువైనదిగా గుర్తించారని వెల్లడించారు. 2010లో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన అధికారులు సర్వేనెంబర్ 141లోని స్థలంను నిర్మాణ పనులు చేపట్టిన సంబందిత శాఖకు అప్పగించారు. నిర్మాణ పనులను నిలుపుదల చేయకపోగా భవన నిర్మాణ పనులను వేగవంతం చేయటంతో భూములు కోల్పోయిన వారంతా స్థానిక ఎంఎల్ఏ, ఇతర ప్రజాప్రతినిధులను కలసి వినతులను అందజేశారు. ఎట్టకేలకు తమకు న్యాయం జరగనందున ఈ క్రమంలో కాస్తు, కబ్జాలో ఉన్న పేద మధ్య తరగతి వారు ఆందోళన చెంది అప్పటి రెవిన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్, వరంగల్ కోర్టును ఆశ్రయించామని, అయినప్పటికి నిర్మాణ పనులను కొనసాగిస్తుండగా ఎట్టకేలకు హైకోర్టును ఆశ్రయించామని వాపోయారు. కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని కోరామని, మాకు నష్టపరిహారంతో పాటు మరో చోట భూములను కేటాయించాలని కోరారు.

**కాస్తులో ఉన్నా కబ్జా చేశారు**

**గరిమిల్ల నర్సింహారెడ్డి, గొల్లబుద్దారం, భూపాలపల్లి మండలం**



సర్వేనెంబర్ 141/67/02లో ఏడు గుంటలు, 141/67/03లో ఆరు గుంటల భూమి ఉండగా గత 40 ఏళ్ల నుండి కాస్తు కబ్జాలో ఉన్నాం. పట్టాలు సైతం పొంది ఉన్నాం. అట్టి భూమిలో మేము పంటలు కూడా వేయటం జరిగింది. ఎటువంటి సమాచారం లేకుండా నాకు కల భూమిని రెవిన్యూ వారు బలవంతంగా లాక్కుని భవనాలు నిర్మించారు. తీసుకున్న భూమికి నష్టపరిహారంతో పాటు అంతే భూమిని మార్కెట్ ధర ప్రకారం అందజేయాలి.

**ప్రజాప్రతినిధులు స్పందించాలి**

**కొత్త చంద్రయ్య, ఖాసీంపల్లి, భూపాలపల్లి మండలం**



పట్టాలు కలిగిన మాకు చెందిన భూములను రెవిన్యూ అధికారులు బలవంతంగా లాక్కుని ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించటం ఎంత వరకు సమంజసం. గత 42 ఏళ్ల నుండి నేను పట్టా కలిగి ఉన్నా. రెవిన్యూ వారు ఎటువంటి నోటీసు కూడా ఇవ్వకుండా నాకు చెందిన 8 గుంటల భూమిని లాక్కున్నారు. ఇప్పటి వరకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదు. ఈ విషయంలో భూపాలపల్లి ఎంఎల్ఏ స్పందించి మాకు న్యాయం చేయాలి.

**తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి**

**ఎండి ఆఫ్జల్‌బీ, కొంపల్లి, భూపాలపల్లి మండలం**



నేను పేద మైనార్టీ కుటుంబానికి చెందిన దానిని. నాకు గల నాలుగు గుంటల భూమిని రెవిన్యూ శాఖ వారు లాక్కుని బిల్డింగ్‌లు కట్టారు. నా భూమిలో బిల్డింగ్ కట్టడం వలన నిరాశ్రయురాలిని అయ్యాను. పేదరికంలో ఉన్న నాకు ఇప్పటి వరకు కనీసం నష్టపరిహారం ఇవ్వలేదు. పోయిన భూమికి బదులు మరో చోట భూమిని కేటాయించాలి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలి.

**హైకోర్టు ఆదేశాలు పట్టించుకోవటం లేదు**

**ఎర్ల సమ్మక్క కొంపల్లి , భూపాలపల్లి మండలం**



నేను హరిజన కుటుంబానికి చెందిన దానను. కడు పేదరికంలో మగ్గుతున్నాను. నాకు సర్వేనెంబర్ 141లో 11 గుంటల భూమి కలదు. భూమికి సంబందించిన పట్టా పాస్‌బుక్ కలిగి ఉన్నాను. గత కొన్నేళ్ల క్రితం నుండి పత్తి పంటలను అట్టి భూమిలో పండించాను. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రెవిన్యూ వాళ్లు నా భూమిని లాకున్నారు. ఈ విషయంలో నేను మరికొంత మందితో కలసి హైకోర్టును ఆశ్రయించగా కౌంటర్ వేయాలని కలెక్టర్‌ను ఆదేశించినా పట్టించుకోవటం లేదు. ఏడాది గడచినా కౌంటర్ వేయటం లేదు.

## సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలి

**- కలెక్టర్ సత్యశారదదేవి**

**నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో జరుగుతున్న సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి అన్నారు. ఆదివారం నర్సంపేట డివిజన్‌లో సర్వే తీరును పరిశీలించారు. మండలంలోని ఆకులతండాలో సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే చేస్తున్న సమయంలో వ్యక్తుల కుటుంబాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలన్నారు. ఎలాంటి లోపాలు లేకుండా సరిచూసుకోవాలన్నారు. త్వరగా సర్వేను పూర్తి చేసి ఆన్‌లైన్‌ను కూడా త్వరగా మొదలుపెట్టాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్‌తో పాటు మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, జడ్పీసీఈవో రాంరెడ్డి, సీపీవో గోవిందరాజన్, తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరి శ్రీధర్ తదితరులు ఉన్నారు.



## పకడ్బందీగా వివరాలను సేకరించాలి

**హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**ఐనవోలు,నవంబర్10, ప్రభాతవార్త**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పులకు తావివ్వకుండా పకడ్బందీగా వివరాలను సేకరించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సూచించారు. ఆదివారం మండలంలోని పున్నేలు గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వివరాల సేకరణ తీరు ,ఫారం లో నమోదు చేసే వివరాలను పరిశీలించి సేకరణ పూర్తయిన వివరాలను గుణకులను అడిగి తెలుసుకుని ఏమైనా ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.అలాగే రాంనగర్ రైతు వేదిక వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం తేమశాతం పరిశీలించి తూకం వివరాలను సొసైటీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడారు.కొనుగోలు కేంద్రాల్లో



ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని,సన్న వడ్లకి రూ 500 బోనస్ సైతం ప్రభుత్వం ఇస్తుందన్నారు.కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నందన సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు,తాసిల్దార్ విక్రమ్ కుమార్,ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు,ఏవో సునీల్ కుమార్ రెడ్డి,ఆర్ఐ మల్లయ్య, ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లు,సొసైటీ సీఈవో సంపత్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్వాగతం పలికిన టిఆర్ఎస్ నాయకులు

**రెండు గంటలు రోడ్డుపై ఉండి కేటీఆర్ కోసం వేచి చూసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్.కార్యకర్తలు**

**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నా కేటీఆర్..**





ప్రభాతవార్త ఎల్కతుర్తి :

మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు మూడు గంటల నుండి 6 గంటల దాకా నిరీక్షణ చేసిన కార్యకర్తలు ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్యకర్తలు మాట్లాడుతూ కేటీఆర్ రోడ్ షో సందర్భంగా మండల కేంద్రంలో కేటీఆర్ కు ఘన స్వాగతం పలికినట్లు వారు తెలిపారు అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ భానసంచాతో స్వాగతం పలికి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు జోస్ నింపారు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తోపాటు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు చేస్తూ భయంకరంగా జైల్లో వేస్తున్నట్లు వారు తెలిపారు అలాంటి చర్యలు చేయడం మానుకోవాలని ఈ సందర్భంగా సతీష్ కుమార్ అన్నారు మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెచ్చింది టిఆర్ఎస్ పార్టీ నేనని కేటీఆర్ మండల కేంద్రానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో పాటు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిట్టల మహేందర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా పూలమాలతో సత్కరించారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన నన్నపునేని నరేందర్

**భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన నన్నపునేని**



ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ : హన్మకొండ పర్యటనకు విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హైదరాబాద్ ప్రదాన రహదారి కరుణపురం చర్చ్ వద్ద బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. అనంతరం వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో నరేందర్ సమక్షంలో భారీ బైక్ ర్యాలీని ఓ ప్రైవేట్ వివాహ వేడుక వరకు నిర్వహించి కేటీఆర్ పై ఉన్న సోదర భావాన్ని నరేందర్ వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు,వరంగల్ తూర్పు ముఖ్య నాయకులు, యూత్ నాయకులు,మహిళా నాయకురాలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికల కోసం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి





బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:

బిజెపి తెలంగాణ సంస్థాగత ఎన్నికల కోసం బిజెపి పార్టీ కార్యకర్తలను సిద్ధం చేయడానికి రాష్ట్ర శాఖ సూచనల మేరకు ఆదివారం బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన సంస్థాగత ఎన్నికల పర్వం2024, వరంగల్ జిల్లా స్థాయి కార్యశాల జిల్లా కార్యాలయం ధర్మారం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యశాలలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమ రాష్ట్ర కన్వీనర్ మార్తినేని ధర్మారావు, బిజెపి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి వేముల నరేందర్ రావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, జి.రాణా ప్రతాప్ రెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జిల్లా పదాధికారులు, మండల, డివిజన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్



ప్రభాత వార్త ఎల్కతుర్తి: మండలంలోని వివిధ గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలను బిజెపి రాష్ట్ర నాయకులు కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పరామర్శించి కుటుంబాలకు వ్యక్తిగతంగా ప్రగడ సంతాపం తెలిపి భరోసా ఇచ్చారు కేశపూర్ లోని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్రగోళ్ల శ్రీనివాస్ వారి తల్లి ఎర్రగోల్ల కోరమ్మ చింతలపల్లి లోని సీనియర్ జర్నలిస్ట్ హింగే అశోక్ దామెర గ్రామంలో శ్యాంసింగ్ కుమారుడు కిషన్ సింగ్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తో పాటు మండల పార్టీ అధ్యక్షులు కుడితాడి చిరంజీవి గొర్ల కాపర్ల జిల్లా కన్వీనర్ వెంకటేష్ యాదవ్ నాయకులు పెరుగు మధు శ్రీకాంత్ యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు మా మద్దతు బీసీలకే

**పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముదిరేసి చెన్నయ్య, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, జేఏసీ చైర్మన్ రావుల కార్ వెంకటేశ్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో. విలేకరుల సమావేశంలో తెలిపారు వారు మాట్లాడుతూ ఆదివారం రోజున మండల కేంద్రంలో పిఆర్టియు తెలంగాణ ఆత్మీయ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత జిల్లా విద్యాధికారి చంద్రమోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, ప్రచార కార్యదర్శి మన్నే చంద్రన్న, ఆర్థిక శాఖ కార్యదర్శి పులి దేవేందర్, రాష్ట్రం మహిళా కార్యదర్శి విజయలక్ష్మి పాల్గొన్నారు ఈ నూతనంగా ఎన్నికైన మహాదేవపూర్ మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక జరిగింది. అనంతరం కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అర్చకులు



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :

వరంగల్ శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ ఈవో దేవాదాయ శాఖ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎలపాటి పద్మావతి రత్నాకర్ రెడ్డి ప్రధమ కుమారుడు అయిన అఖిలేందర్ రెడ్డి తో శ్రీ నిషా రెడ్డి వివాహ మహోత్సవం ఓ ప్రైవేట్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవంలో శ్రీ గోవిందరాజస్వామి ప్రధానార్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత మీసాల ప్రకాష్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ భాష పాక సదానందం తో పాటు కాంగ్రెస్ నాయకులు ఇనుగాల శరత్. గొంతి మోహన్ రెడ్డి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుల్ల పెల్లి హరికృష్ణ. పోలేపాక విశాల్ బాబు. కొండమీది సదానందం. సర్దార్ జస్వీర్ సింగ్. దౌడు నాగరాజు. భైరబోయిన రాజు యాదవ్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రధానార్చకులు.. అర్చకులు వధూవరులకు పట్టు వస్త్రాలు బహూకరించి ఆశీర్వచనాలు అందజేశారు.

## చిట్టి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజి సిఎం కేసీఆర్

**మాజి శ్యాసన సభ్యులు సతీష్ కుమార్.....**





ప్రభాత వార్త ఎల్కతుర్తి: మండల కేంద్రములో వొడితల యువసేన వ్యవస్థాపకులు. గొడిశాల చిట్టి గౌడ్ ఒడితల కుటుంబానికి నమ్మిన బంట్టు లాగ ఉంట్టు రాజ్య సభ సభ్యులు మాజి ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంత రావు హుస్నాబాద్ మాజి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ వారి తనయులు ఇంద్రనిల్ కుటుంబానికి 14 సంవత్సరాల నుండి కుటుంబ సభ్యులుగా నమ్మకమైన వ్యక్తిగా పార్టీలకతీతంగా స్నేహంగా ప్రేమతో ఉంటు ఏ పండుగ కార్యక్రమాలు వచ్చిన కలిసి మెలిసి ఉండే గొడిశాల చిట్టి గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్టుగా మండల కేంద్రములో ఆదివారం రోజున మాజి ఎమ్మెల్యే సతీష్ కుమార్ పత్రికకు ముఖంగా తెలిపారు టీఆర్ ఎస్ పార్టీ. కార్య కర్తలు సమీక్షములో కేక్ కట్ చేస్తూ తమ పుట్టిన రోజు వేడుకలకు హాజర్నైనదు కుటుంబానికి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా చిట్టి గౌడ్ తెలిపారు...

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**నడికూడ,నవంబర్ 10, ప్రభాతవార్త:**

అప్పుల బాధతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన నడికూడ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గోనెల ఓదెలు 50 సంవత్సరాలు అనే వ్యక్తి నడికుడ గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి మృతి చెందాడు. అతనికి భార్య రమ కూతురు కొడుకు ఉన్నారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఓదెలు తమ కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పులు తీర్చలేకపోతున్నానని ఎపుడూ మనస్థాపానికి గురయ్యేవాడని తెలిపారు. తమకు ఉండబడిన 20 గుంటల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ కూలి పనులకు వెళ్తూ జీవనం సాగించేవారు.ఆదివారం తెల్లవారు జామున ఓదెలు వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి వస్తానని వెళ్ళాడు. తన వ్యవసాయ భూమి వద్ద పంట చేనులో పురుగుల మందు తాగి ఉన్నాడనే సమాచారం అక్కడ చూసిన వారు తెలియజేయడంతో వెళ్లి చూసేసరికి చనిపోయి ఉన్నాడు. అప్పుల బాధ తట్టుకోలేక తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడు ఓదెలు భార్య రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరకాల ఎస్ఐ శివకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, నవంబరు 10 ప్రభాతవార్త :*

జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2025కార్యక్రమాన్ని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. 2025, జనవరి 1 నాటికి 18సంవత్సరాలు నిండే వారు లేదా ఇప్పటికే 18సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులుగా పేర్కొన్నారు. జనగామ పట్టణంలోని పోలింగ్‌స్టేషన్లను కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించారు. రైల్వే స్టేషన్‌రోడ్డులో గల



ప్రభుత్వ హైస్కూల్ వద్ద ఉన్న పోలింగ్ స్టేషన్లు 245, 246, 247, 256, 257 పోలింగ్ బూత్‌లను పరిశీలించి బూత్‌స్థాయి అధికారులకు మార్గదర్శకాలు అందించారు. ప్రజలు తమ పేరును ఓటరు జాబితాలో చేర్చుకోవడానికి ఈనెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరుగా నమోదు చేసుకునేందుకుగాను వెబ్‌సైట్ ద్వారా, ఓటరు హెల్ప్‌లైన్, మొబైల్ యాప్ ద్వారా కూడా సులభంగా నమోదు చేసుకోవచ్చునని, జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటుహక్కును పొందడానికి ముందుకు రావాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం



# కులగణన సర్వలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్

*పాలకుర్తి, నవంబరు 10 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం తొర్రూరు (జె) గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కులగణన సర్వేను జనగామ అదనపు కలెక్టరన పింకేష్‌కుమార్ ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే అధికారులు, ఎన్యుమరేటర్లకు తగిన సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంఈవో నర్సయ్య, మాస్టరన ట్రైనర్ సూర్యప్రకాష్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# సర్వేలో వ్యక్తిగత గోప్యతకు నష్టం వాటిల్లే అంశాలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి

**- మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రాష్ట్ర ప్రభుత్వం కులగణన సమస్యపై ఇంటింటి సర్వే చేస్తున్న అంశాలలో వ్యక్తిగత గోప్యతకు నష్టం వాటిల్లే అంశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు సిహెచ్.రాజారెడ్డి అన్నారు. కులగణన సర్వే సమస్య మంచిదే అయినా దానికి సంబంధించిన అంశాల వరకే పరిమితమైతే బాగుంటుందన్నారు. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్న ఈ సమయంలో ఫోన్ నంబరు, ఆధార్‌కార్డు నంబర్లు, బ్యాంకు ఖాతాలు సంబంధించిన అంశాలు కోరడంతో ఇవి సైబర్ నేరగాళ్లకు తెలిస్తే నష్టం జరుగుతుందని, కొంతమంది ఇబ్బంది పడుతున్నారన్నారు. కులగణన సర్వేకు ఆస్తులు, అప్పులు అవసరం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, వ్యక్తిగత గోప్యత బహిర్గత పర్చవలసిన అవసరం లేదని న్యాయస్థానాలు తెలిపాయన్నారు. కొందరు పూర్తి సమాచారం చెప్పడానికి చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ప్రభుత్వం గమనించి వెంటనే వీటిపై వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని కోరుతున్నామన్నారు.

# సభ్యత్వ నమోదుతో టీడీపీకి పూర్వ వైభవం

*రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :*



మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఆశయ సాధనలో టీడీపీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ సీఎం నారాచంద్రబాబు సమక్షంలో 2024-26సంవత్సరానికి తెలంగాణలో సభ్యత్వ కార్యక్రమం టీడీపీ కి పూర్వ వైభవం తెస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రం అన్నారు. ఆదివారం మండలంలోని నిడిగొండ గ్రామంలో మర్లపాటి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం, ఉమ్మగోని నర్సయ్య, ఎండి.జాంగీర్, మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, భాస్కర్, సీనియర్ నాయకులు జ్యోతి లక్ష్మీనారాయణ మాల మల్లేశం, బస్సాటి తానాజీ, తోడి యాదగిరి, కాటా శ్రీశైలం, దేవర శ్రీశైలం, బాలరాజ్, ఎండి.అఫ్జల్, సుధాకర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దూడపై వీధి కుక్కల దాడి

*పాలకుర్తి, నవంబరు 10 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం విస్నూరు రోడ్డు మార్గాన ఉన్నటువంటి హెచ్‌పీ పెట్రోల్‌బంక్ పక్కన ఉన్న సంపత్ యాదవ్ వ్యవసాయ క్షేత్రంలో దూడపై వీదికుక్కలు దాడిచేశాయి. ఈసంఘటనలో దూడ తీవ్రంగా గాయపడగా అటుగా వెళ్లుతున్న వ్యక్తులు కుక్కలను తరిమివేసి దూడను రక్షించారు.

# జీవన విధానంతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు

**- డాక్టర్ శివశంకర్‌రావు**

*జనగామ టౌన్, నవంబరు 10 ప్రభాతవార్త :*



మన రోజువారి జీవన విధానంతో మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చునని లయన్స్‌క్లబ్ జనగామ బి బాయ్స్ అధ్యక్షుడు, ఫిజియోథెరపీ వైద్యుడు డాక్టర్ డి.శివశంకర్‌రావు అన్నారు. ఆదివారం ఉదయం లయన్స్‌క్లబ్ బి బాయ్స్ ఆధ్వర్యంలో జనగామ దుర్గానగర్‌లోని బతుకమ్మ కుంట ప్రాంతంలోనిర్వహించిన ఉచిత మధుమేహ (షుగర్) నిర్ధారణ పరీక్షా శిబిరంలో పాల్గొని సేవలందించారు. ఉదయం వాకర్స్ అధికంగా పాలొనగన్న శిబిరంలో డా.శివశంకర్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, నియమం లేని ఆహారపు అలవాట్లు, మరెన్నో ఇతర కారణాల వల్ల మధుమేహం వ్యాధి వచ్చినా భయపడవలసిన పనిలేదని అన్నారు. ఐతే ఆహారం విషయంలో క్రమశిక్షణ, నడక, వ్యాయామం తదితర విషయాలలో క్రమంగా పాటించడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం సులభమేనని అంటూ అందరూ పాటించాలని సూచించారు. ఈ రోజు శిబిరంలో 120మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి సలహాలు ఇచ్చినట్లు క్లబ్ కార్యదర్శి ఎం.బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కె.అనిల్, రీజియన్ కార్యదర్శి కన్నా శ్రీనివాస్, క్లబ్ సభ్యులు లగ్గిశెట్టి కిశోర్, వై.రాము, నాగరాజు, ఎం.వెంకటేశ్వర్లు, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

# తేమశాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదేరోజు రవాణా చేపట్టాలి

*రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :*



ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ శేఖర్ రిజ్వాన్‌పాషా అన్నారు. ఆదివారం మండలంలోని కోమల్ల గ్రామంలో పర్యటించి ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను, గ్రామంలోచేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. రైతులు సమర్పించిన పత్రాలను పరిశీలిస్తూ కేంద్రానికి ధాన్యం తీసుకవచ్చిన ప్రతీరైతు వద్ద ముందుగానే కావాల్సిన పత్రాలు తీసుకోవాలని తేమశాతం వచ్చే వరకు రైతుధాన్యం పరిశీలిస్తూ రైతు ఎదురుగానే తేమశాతం నమోదు చేయాలన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

*రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :*



ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగి ఉన్నతస్థానంలో ఉండాలని రాష్ట్ర ఆర్యవైశ్య కౌన్సిల్ సభ్యులు పోకల శివకుమార్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆర్యవైశ్య జోనల్ చైర్మన్ తుమ్మలపల్లి సోమేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో కోరెల ఉపేందర్, శ్యామ్‌శెట్టి శంకరయ్య, ఓరుగంటి శంకర్, లింగం దుద్దిల్ల రాజేందర్, పల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రేగాను కలిసిన బీఆర్ఎస్ నూతన కన్వీనర్‌లు, కో.కన్వీనర్‌లు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఆదివారం భద్రాచలం పర్యటనకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును నూతనంగా బీఆర్ఎస్ పార్టీ మండలాల కన్వీనర్‌లు,కో.కన్వీనర్‌లుగా ఎన్నికైనా భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల కన్వీనర్‌లు,కో.కన్వీనర్‌లు ఆకోజు సునిల్ కుమార్, రేపాక పూర్ణ చందర్ రావు,కణితి రాముడు,ఎం.డీ.జానీ పాషా, దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్ కుమార్.వాజేడు,వెంకటాపురం మండలాల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణరెడ్డి, గంప రాంబాబులు మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించారు. రేగా వెంట నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ ఉన్నారు.



# కుల గణనకు చట్టబద్ధత కల్పించాలి

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త
ప్రస్తుతం జరుగుతున్న కుల గణనను నిష్పక్షపాతంగా నిర్వహించి చట్టబద్ధత కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యాంయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలో బీసీభవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం జిల్లా ఇంచార్జి సోల్తి సారయ్యగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంయాదవ్ మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం చేపట్టిన కులగణన నిష్పక్షపాతంగా నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభ దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, అదేవిధంగా కేంద్రంలో కూడా ఓబీసీ కుల గణన చేసి జనాభ ప్రకారం ఎంపి, ఎమ్మెల్యే స్థానాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో



బీసీలను నిలబెట్టి బీసీ సంఘాలే ప్రజల్లోకి వెళ్లనున్నారని జాతీయ పార్టీల్లో జనగణనలో కులగణను వేగవంతం చేసి ఎన్నికల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సోల్తి సారయ్య మాట్లాడుతూ ప్రతి కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి కుల జనాభ ప్రకారం బడ్జెట్ కేటాయించాలన్నారు. నర్సంపేట పట్టణంలో రాభోయే మున్సిపాలిటి ఎన్నికల్లో బీసీ నాయకులు పోటీ చేసే విధంగా కార్యచరణ రూపొందించి బరిలోకి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నిలారపు నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తి రవి, పట్టణ అధ్యక్షుడు గందు రవి, బీసీ ఐక్య వైదిక అధ్యక్షులు పంజాల వెంకట్, ఆవుల పృథ్వీరాజ్, శ్రీనివాస్, సాయికుమార్, మద్దెల సాంబయ్య, గోపగాని వెంకన్న, బైరి నాగరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## సిపిఎం మహాసభను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో ఈ నెల 17న జరుపతలపెట్టిన సిపిఎం ఏరియా ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి నమిండ్ల స్వామి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండలాల మహాసభలు తొలిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. హామీలను విస్మరించిన పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బిల్ల భూపాల్‌రెడ్డి, మొగులూరి శారద, పరికి మధుకర్, ఏనుగుతల నరేష్, జన్ను రమేష్, చీనూరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజాన్ని స్థాపించడమే అమరవీరులకు అందింజే నిజమైన నివాళి

**సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నేతల పిలుపు**

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



సమసమాజాన్ని స్థాపించడమే అమరవీరులకు అందించే నిజమైన నివాళి అని త్యాగధనుల విప్లవ స్ఫూర్తితో విప్లవోద్యమాన్ని బలోపేతం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నేతలు పిలుపునిచ్చారు. సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద ఎర్ర జెండాలు ఎగురవేసి సంస్మరణ సభను నిర్వహించి అమవీరులకు విప్లవ జోహార్లు అర్పించి వారి త్యాగాల స్మరించుకొని వారి ఆశయాల సాధన కోసం విప్లవ ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర పిలుపులో భాగంగా శనివారం రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు మహేశ్వరం గ్రామంలో మొదట ఊరేగింపు నిర్వహించి, స్థానిక నాయకులు సీనియర్ దార లింగన్న చేతుల మీదుగా ఎర్రజెండాను ఎగురవేసి అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న చంద్రన్న, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జిల్లా ఇంచార్జి కామ్రేడ్ గద్దం సదానందం, జిల్లా కార్యదర్శి చిర్రా సూరి, డివిజన్ కమిటీ సభ్యులు కత్తుల కొమురయ్య, బానోతు జవహర్లాల్, అలువాల నరేష్, గట్టుకుప్పుల రవి, చొప్పరి పైడి, గణిపాక సుధాకర్, మనోహరస్వామి, రామోజీ భద్రాచారి ప్రభాకర్, రాజేందర్, మంగలి కొమురయ్య, మంగలి సదానందం, మోతే వీరారెడ్డి తదితర గ్రామ కమిటీ సభ్యులతో పాటు 40మంది ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త
మండలంలోని లక్నెపల్లి గ్రామానికి చెందిన గన్న లక్ష్మీ-నరేష్‌ల కూతురు సాన్విక నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్‌కి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాగృతిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాడు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. కాగా నాటి ఉపాధ్యాయులు మిత్రులైనటువంటి దివంగత తాళ్లపెల్లి కృష్ణ, విజేందర్‌గౌడ్, బాలకృష్ణప్రసాద్, వీరేందర్‌ల ఆత్మశాంతికోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, హరిప్రసాద్, సత్యకుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, బిక్షపతి, సాంబయ్య, సంతోష్, నర్సయ్య, శౌరిఅనంతిన, సంగీత, విజయ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త
మండలంలోని రాములునాయక్‌తండాలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా మృతిచెందాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నారావుపేట మండలానికి చెందిన వైనాల కొమురయ్య(57) అనే వ్యక్తి ఆదివారం ఉదయం రాములునాయక్‌తండాలో తెలిసిన వారి ఇంటికి వెళ్లారు. అక్కడ అనుమానస్పదంగా మృతిచెందాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

**-సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత**

దుగ్గొండి, నవంబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్‌ఫండ్ కనుకుంట్ల జ్యోతి రమేష్ 25000, బీరబోయిన రజిత సుమన్, 18వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు నిరుపేదలకు ఎంతో మనోధైర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బూర్గు రవీందర్‌గౌడ్, నాయకులు, కొలిపాక బుచ్చయ్య, కామిశెట్టి రమేష్, కొమ్ము లక్ష్మయ్య, ఏరుకొండ కొమురయ్య, జన్ను రవి, అదువ బుచ్చయ్య, ఎలబోయిన సాంబరావు తదితరులు పాల్గొన్నారు.

## యువజ్యోతి యూత్ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో యువజ్యోతి యూత్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన మాదాసి కొమురమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు యూత్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. తమవంతు సహాయంగా నగదు రూపాయలు 3వేలతో పాటు క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు గడ్డల ప్రశాంత్, దేవేందర్, సుంకరి రాజు, సదిరం రాజు, గుర్రం స్వామి, చెరుపల్లి రాజు, మాదాసి రమేష్, సునిల్, రాంప్రసాద్, సిద్ధు, అంజు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు కంటి పరీక్షలు

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో వయోవృద్ధులకు ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిబిరంలో శరత్ మ్యాక్సి విజన్ సూపర్ స్పెషాలిటి వైద్యుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం కొనసాగించారు. వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి శుక్లాల కోసం అవసరమైన వారిని నమోదు చేసుకున్నారు. అనంతరం వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ గురుకులం కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, వరంగంటి మల్లయ్య, కంది నారాయణరెడ్డి, గట్ల కృష్ణయ్య, నర్సింహచారి, అడువ సత్తయ్య, సిద్ధ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్వీసులపై మీసేవ నిర్వాహకులు అవగాహన కలిగి ఉండాలి

## డిస్టిక్ మేనేజర్ శ్రీకాంత్

ప్రభాతవార్త ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి

మీ సేవ కేంద్రాల ద్వారా రాబోయే నూతన సర్వీసులపై మీ సేవా నిర్వాహకులు అవగాహన కలిగి ఉండాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈఎస్డీ కమిషనర్ ఆదేశాల మేరకు అదివారం ఐడివోసి కార్యాలయంలో జిల్లా పరిధిలోని అన్ని మీ సేవా కేంద్రాల ఆపరేటర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీయం మాట్లాడుతూ మీ సేవా కేంద్రాల నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సేవలకు ప్రజల నుండి రుసుము తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డిఎం రమేష్, రాకేష్, జిల్లాలోని అన్ని మీ సేవా కేంద్రాల ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## ఎమ్మార్పీఎస్(టీఎస్ ) మండలాధ్యక్షుడు మంత్రి రాజబాపు

మల్హార్ రావు, ప్రభాతవార్త



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్( టీఎస్ ) మండల అధ్యక్షుడు మంత్రి రాజబాబు అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని దళితుల పక్షాన పోరాటం చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పోలీసులు లాఠీ చార్జ్ చేసి ఇబ్బంది పెట్టిన విధానాన్ని ఎమ్మార్పీఎస్( టీఎస్) రాష్ట్ర అధ్యక్షులు వంగపెల్లి శ్రీను మరియు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలికేటి రాజన్న ఆదేశాల మేరకు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసులు దళితుల యువకులను కాళ్లతో తన్నడం, దళిత ఆడపడుచులు అని చూడకుండా వారి పట్ల దురుసుగా ప్రవర్తించడం చాలా హేళనమైన చర్య అని ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అకౌంట్ లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయకుండా వాళ్లను పోలీసులతో లాఠీచార్జి చేపిస్తూ దళిత ప్రజలను చిత్రహింసలకు గురి చేస్తున్నారు ఇదేనా ఇందిరామరాజ్యం అంటే అని ప్రశ్నించారు. న్యాయంగా దళితులకు రావాల్సి న దళిత బంధు నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత తప్పదని అన్నారు.

# ఇందిరమ్మ కమిటీల్లో రాజకీయ జోక్యం నివారించాలి

## -సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించే ఇందిరమ్మ గ్రామ కమిటీల్లో రాజకీయ జోక్యాన్ని నివారించాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామంలో ఉన్న యలమంచి సీతారామయ్య భవన్‌లో సీపీయం పార్టీ మండల కమిటీ సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ... ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికి అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రేషన్‌కార్డు లేని అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఎస్టీలకు గత ప్రభుత్వం ట్రైకార్ రుణాలు మంజూరు చేసి ఇంతవరకు లబ్ధిదారులకు అందజేయలేదని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, బొల్లి సూర్యచంద్రరావు, సమ్మక్క, లోకేష్‌బాబు, కొమురం చంటి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# భద్రాద్రి మహిళా మండలి ఔదార్యం


భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకు చెందిన రోజువారి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్న మున్నా అనే మహిళ ఆరోగ్యరీత్యా మరణించింది.ఆమెకు నర్సింగ్ చదివే అమ్మాయి, టెన్త్ క్లాస్ చదివే అబ్బాయి ఉన్నారు. భర్త అనారోగ్యం రీత్యా భర్తని, కూతుర్ని, కొడుకుని, ఆమె రెక్కల కష్టంతోనే చూసుకునేది ఆమె మరణించడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో విషయాన్ని తెలుసుకున్న భద్రాద్రి మహిళా మండలి సభ్యుల సహకారంతో నెలకి సరిపడే నిత్యవసర సరుకులు, బియ్యంను అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అదేవిధంగా కూతురు చదువు పూర్తయ్యాక జీవన్ హస్పిటల్ నిర్వహకురాలు డా. స్పందన హాస్పటల్లో ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోండేలపద్మ, మల్లిక, ప్రభామని, శిల్ప, శారద, రమ, పిలక మాధవి తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో శాశ్వత అన్నదానానికి విరాళం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి ఆదివారం రూ.50వేల రూపాయలు విరాళం అందిందని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఉద్యోగ రీత్యా కలకత్తా లో ఉంటున్న సూర్య కౌండిన్య, పూర్ణిమ దంపతులు బాబా వారి ఆలయంలో జరుగు శాశ్వత అన్నదానమునకు రూ.50వేల రూపాయలు విరాళాన్ని జర్మనీలో ఉంటున్న వారి కుమారుడు ఫణి సాయిరాం ప్రకాష్ పేరున అందించారని తెలియజేశారు. విరాళం అందించిన దాతను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లచ్చిగూడెం గ్రామానికి చెందిన మిడియం సవిత అనే మహిళకు చెందిన పూరిళ్ళు ఆదివారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఎవరూ లేమి సమయంలో విద్యుత్ షాట్‌సర్క్యూట్ సంభవించి పూరింటిపై మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లో ఉన్న వస్తువులు, వంట సామాగ్రి, దుస్తులు, కొంత నగదు అగ్నికి అహుతి అయ్యాయి. సర్వం కోల్పోయి బాధిత కుటుంబం నిరాశ్రయురాలైంది.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# గెలిచిన వారికంటే ఓడిపోయిన వారికే బాధ్యత ఎక్కువ

## రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాం

భూపాలపల్లి, నవంబర్10, ప్రభాతవార్త

సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్, టిఎస్‌యూఎస్ సంఘాలకు వచ్చిన ఓట్లు మమ్మల్ని కృంగతీయవని, మరింత రెట్టింపు ఉత్సాహంతో కార్మికుల కోసం పనిచేస్తామని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు కామెర గట్టయ్య అన్నారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి ఎన్నికల్లో విజయం సాధించిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు అభినందనలు తెలిపారు. సింగరేణి కార్మికులకు వరాల జల్లు కురిపించిన గెలిచిన సంఘాలు అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలను నెరవేర్చటం కోసం పనిచేయాలని సూచించారు. కార్మిక వ్యతిరేక విధానాలతో వారి నడవడిక ఉంటే కార్మిక క్షేత్రంలో ఎండగడతామని అన్నారు. గత మూడు మాసాలుగా మెడికల్ బోర్డుకు పిలవనందున పెండింగ్‌లో ఉందని, ఎన్నికల మెనిఫేస్టో ప్రకారం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఎటువంటి దోపిడి లేకుండా మెడికల్ బోర్డు పునరుద్ధరణకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, రాళ్లబండి బాబు, శ్రీధర్, సాజిద్, మదుకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధు

మల్హార్ రావు, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన పగడాల మధునమ్మ పెద్ద లింగయ్య పుత్రుడు డా,, లక్ష్మణ్ పటేల్ మాధురి వివాహ వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో జరగగా కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరిగుండం గ్రామంలో సమగ్ర సర్వే చేపట్టాలి

## -ఇంటింటి సర్వే నుంచి గ్రామాన్ని తీసివేయడంపై గ్రామస్తుల ఆందోళన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సిరిగుండం గ్రామంలో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించాలని ఆ గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత 30 సంవత్సరాల క్రితం వలస వచ్చి అక్కడ స్థిర నివాసం ఏర్పరుచుకని పలు కుటుంబాలు జీవిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఆధార్‌కార్డులు, ఉపాధి పనులు, రేషన్‌కార్డులు, ఓటు హక్కులు అంగన్‌వాడీ సేవలు దుమ్ముగూడెం పీహెచ్‌సీ ద్వారా వైద్య సేవలు ఆ ప్రజలకు అందుతున్నా సమగ్ర సర్వేను మాత్రం ఆ గ్రామానికి మినహాయించడం బాధాకరమని సీపీయం నాయకుడు ఆదివాసీ సంఘ నాయకుడు సరియం కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో పౌరులు ఎక్కడైనా నివసించే హక్కు రాజ్యాంగం కల్పించిందని, సిరిగుండం గ్రామప్రజలు తెలంగాణ ప్రభుత్వం నుంచి అనేక పథకాలు పొందుతున్నా సమగ్ర సర్వేను నిర్వహించకపోవడం బాధాకరమని, ప్రభుత్వ ఉన్నతాధికారులు సిరిగుండం గ్రామ ప్రజల ఆవేదనను అర్ధం చేసుకుని ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పామాయిల్ ఫ్యాక్టరీలో వ్యక్తి మృతి ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

*దమ్మపేట రూరల్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :*



స్థానిక అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో ప్రమాద వశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. స్థానికులు కొందరు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా జీలుగుమిల్లి మండలం అంకంపాలెం గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వరరావు(30) అను వ్యక్తి పామాయిల్ ఫ్యాక్టరీలో ఓ ప్రైవేట్ ట్రాక్టర్ పై డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి దాదాపుగా 12 గంటల సమయం దాటిన తర్వాత ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వెంకటేశ్వర్లును అదే ఫ్యాక్టరీలో పనిచేసే వేరే ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డొల్ల తగిలి ప్రమాదానికి గురైనట్లు సమాచారం. దానితో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే పడిపోవడంతో ఫిట్స్ రావడం వలన పడి ఉంటాడని , ప్రమాదాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినట్లు కొందరు చర్చించుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు తరలించే సరికి మృతిచెందాడు. వెంటనే రాత్రికి రాత్రే తన స్వగ్రామమైన అంకంపాలెం నకు మృతుడిని చేరవేశారు. అంతా గుట్టుచప్పుడు కాకుండా చేద్దామనుకునే ప్రయత్నానికి స్థానికుల సమాచారం తో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. మరలా అట్టి మృతదేహాన్ని వెనుకకు (దమ్మపేట)కు తీసుకువచ్చి పోలీసులు కేసునమోదు చేశారు.పోస్టుమార్టం నిమిత్తం అశ్వారావుపేట తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ విషయమై స్థానిక ఎస్సై సాయికిషోర్ రెడ్డి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన చీపురుగూడెం విద్యార్థి

*దమ్మపేట రూరల్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :*



మండల పరిధిలోని చీపురుగూడెం ఆశ్రమపాఠశాల విద్యార్థి జి.సాయిరామ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారు. ఈ మేరకు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపిన వివరాల ప్రకారం పదవతరగతి చదువుచున్న సాయిరామ్ ఈ నెల 5నుండి 8 వతేదీ వరకు భువనగిరి జిల్లా మాధాపూర్ లో జరిగిన అండర్ 17 బాలుర విభాగంలో కబడ్డీ ఆటల పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో అత్యంత క్రీడా ప్రతిభ కనబరచి పలువురిని ఆకట్టుకున్నారు. ఏకంగా జాతీయస్థాయిలో జరిగే అండర్ 17 బాలుర విభాగంలో కబడ్డీ ఆడటానికి సాయిరాం ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో పాటుగా ఫిజికల్ డైరెక్టర్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాలరావు, పిఇటి వీరభద్రం , ఉపాధ్యాయులు ,సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## అజ్మీర గుండ్యా నాయక్ మృతి తీరని లోటు



*కామేపల్లి, నవంబర్ 10 (ప్రభాతవార్త):*

కామేపల్లి పంచాయితీ పరిధిలోని కొత్తతండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర గుండ్యా నాయక్ (80) మృతి తీరనిలోటని తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. నాయక్ మృతదేహంపై ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. నాయక్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, దొడ్డిగర్ల సుందరం, మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్,అజ్మీర అర్జున్, కొత్వాలి, కాంగ్రెస్ నాయకులు కొర్ర రాములు, అజ్మీర పాపియా నాయక్, భూక్యా సీతారాములు, అజ్మీర రమేష్, అజ్మీర కృష్ణ, మాలోత్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.అదే విధంగా నాయక్ మృతదేహంపై డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, అంబడిపూడి సత్యం తదితరులు పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

## ముగిసిన తెలంగాణ రాష్ట్రస్థాయి ఖో ఖో ఛాంపియన్‌షిప్



*కల్లూరు, నవంబర్ 10, (ప్రభాతవార్త)*

ఈ నెల 8, 9, 10వ తేదీలలో కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మినీ స్టేడియం గ్రౌండ్ నందు జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 68వ అండర్ 17 బాలికల ఖో ఖో ఛాంపియన్ షిప్‌లో తెలంగాణ రాష్ట్రం నుండి పాత పది జిల్లాల పరిధిలో ఉన్న బాలికలు పాల్గొని ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలు లీకం నాకౌట్ పద్ధతిలో నిర్వహించి ఈ రోజు నాకౌట్ దశలో మొత్తం నాలుగు మ్యాచ్‌లను నిర్వహించడం జరిగింది. రెండు సెమీ ఫైనల్స్ ఒక లూజింగ్ సెమీ ఫైనల్స్ మొత్తం కూడాను ప్రథమ స్థానాన్ని జట్టు నల్గొండ కైవసం చేసుకోగా, నాలుగవ స్థానాన్ని రంగారెడ్డి జట్టు కైవసం చేసుకుంది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడల కార్యదర్శి కె. నరసింహామూర్తి సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అబ్జర్వర్ ఎన్. శివరాం, హెడ్మాస్టర్ సీహెచ్. శ్రీహరి, శ్రీనిధి కరస్పాండెంట్ అంజన్‌బాబు, ఎస్‌కె. ముస్తఫా, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ సెక్రటరీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పామర్తి శ్రీనివాసరావు, ఐ. కృష్ణ, ఎస్. రామారావు, ఎస్. ప్రసాద్, ఖమ్మం జిల్లా టీం ఇంఛార్జి గుంటుపల్లి రమాదేవి, మేనేజర్ సీహెచ్. శ్రీదేవి, కె. పద్మావతి, వి. కృష్ణారావు, పి.నరసయ్య, ఎస్‌కె. రంజాన్, ఎన్. వెంకటేశవర్లు, సైదులు, రాము, ఖమ్మం జిల్లా ఖో ఖో టీమ్ కోచ్ ఎస్. దుర్గారెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీస్ బి. బీమా, పసుపులేటివీరరాఘవయ్య పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన ఆర్డీఓ

*కల్లూరు, నవంబర్ 10, (ప్రభాతవార్త)*



కల్లూరు అంబేద్కర్ నగర్‌లో జరుగుతున్న సమగ్ర సర్వేను ఆర్డీఓ రాజేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఎలాంటి తప్పులు లేకుండా విద్య, ఉపాధి, సామాజికవర్గం, రాజకీయ, కుటుంబ పరిస్థితి తదితర అంశాలపై పూర్తి స్థాయిలో సమాచార సేకరణ చేసి సర్వేను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సర్వేలో ఎలాంటి దోషాలు లేకుండా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, సూపర్‌వైజర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటింటి సర్వే..

*కూసుమంచి, నవంబర్ 10 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని గ్రామాలలో ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే పకడ్బందీగా కొనసాగుతుందని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 20836 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉందని తెలిపారు. రెండవ రోజు 1217 కుటుంబాలను సర్వే చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1814 కుటుంబాల వివరాలు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## వెంకయ్య వర్ధంతి విజయవంతం చేయాలి

*కూసుమంచి, నవంబర్ 10 (ప్రభాతవార్త) :*

మచ్చలేని ఉద్యమ నాయకుడు నలగాటి వెంకయ్య అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు వీరేందర్ అన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు తపించిన వ్యక్తి వెంకయ్య అన్నారు. ఆయన 5వ వర్ధంతి తురకగూడెం గ్రామంలోని ఆయన స్వగృహం నందు 12న నిర్వహించనున్నట్లు తెలిపారు. వెంకయ్య నీతి, నిజాయితీగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించి మండల ఆర్గనైజర్‌గా, పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడిగా పార్టీకి సేవలందించారన్నారు. వెంకయ్య విద్యార్థి దశనుంచే పీడీఎస్‌యూలో క్రియాశీలంగా పనిచేశారన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలు నిబద్ధతతో పనిచేసి అనేక నిర్బంధాలు అనుభవించారన్నారు. అలాంటి పోరాట యోధుని వర్ధంతికి పార్టీ జిల్లా నాయకత్వం హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

## పౌష్టికాహార లోపంపై ఆదివాసీ బిడ్డలకు అవగాహన



*తల్లాడ, నవంబర్ 10, (ప్రభాతవార్త)*

ఖమ్మం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు అటవీ గిరిజన కోయ గ్రామం ఏన్కూరు మండలం కొత్తమేడేపల్లి గ్రామాన్ని ఆదివారం పారా లీగల్ వాలంటీర్ కొర్లపాటి అన్నపూర్ణ, ఎస్‌జీవో శ్రీనివాస్‌లు సందర్శించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్ తీసుకోవడం వలన కలుగు ప్రయోజనాలు, పాలసీ పొందిన కుటుంబ సభ్యులకు వివాహ సమయంలో, ప్రసవ సమయంలో సుమారు 30 వేల రూపాయలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 6 లక్షలు, సహజ మరణం అయితే రూ. 1,30,000లు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించి పల్లీ పట్టీలు, రొట్టెలు, సున్నుండలు, బెల్లం, పప్పు చెక్కలు, బిస్కెట్లు, చాక్లెట్లు, మిఠాయిలు అందించి, పాల తల్లులకు, కిశోర బాలికలకు శుభ్రతపై సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు రామకృష్ణ, షేక్ కమాల్‌పాషా, పూలాబాల శ్రీనివాసరావు, సమ్మక్క, చుక్కమ్మ, కుమారి, బీమ్లా, ఉంగి, సతీష్, రమేష్, దేవా, దొక్రి, చుక్కయ్య, దేవి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి నేత్రాలు దానం

*వైరా, నవంబర్10,(ప్రభాతవార్త):*



వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన కొణతాలపల్లి రంగమ్మ(80) శనివారం మృతి చెందారు. ఆమె నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి కుటుంబ దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు. దీంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రనిధి వైద్యులు రంగమ్మ నేత్రాలను సేకరించారు.నేత్రదానం అంగీకరించిన కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.



## నవోదయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం విజయవంతం చేయండి..

*కూసుమంచి, నవంబర్ 10 (ప్రభాతవార్త) :*

జవహర్ నవోదయ విద్యాలయంలో డిసెంబర్ 1 2024న జరగనున్న పాలేరు పూర్వ విద్యార్థుల సమ్మేళనం 'మిలాన్ 2024' ను పురస్కరించుకుని ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆదివారం పాఠశాలలో ప్రిన్సిపాల్ కే శ్రీనివాసులు చేతుల మీదుగా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం 13వ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు కార్యనిర్వాహక బాధ్యత తీసుకుని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ బ్యాచ్ విద్యార్థులు సీహెచ్ మురళి, ఏ మాధవరావు, బీ జవహర్, కే రవికుమార్, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు డీ కీమానాయక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ చేకూరి సుధాకర్, డీ దామోదర్, మస్తాన్, రవి, సుశీల్, భానునాయక్, ఎస్‌పీ ప్రసాద్, డీ కోక్యానాయక్, పాల్గొన్నారు. జవహర్ నవోదయ పాలేరు పూర్వ విద్యార్థులంతా ఈ ప్రకటననే కార్డుగా భావించి డిసెంబర్ 1 2024న జరిగే సమ్మేళనానికి తప్పక హాజరు కావాలని కోరారు.

# మాట తప్పిన ఇరిగేషన్

## పేదల పొట్టలు కొట్టిన ఇంజనీర్లు

### సీతారామా లిఫ్ట్ భూసేకరణలో నయవంచన

### గిరిజనుల్లో మళ్ళీ ఆశలు రేపుతున్నారు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ పెండింగ్ పరిహారం చెల్లిస్తామని., ఇరిగేషన్ ఇంజనీర్లు చెప్పిన మాటలు నీటిమూటలవుతున్నాయి. గడచిన ఐదేళ్ళుగా ఇదే తంతు. 2009లో అవార్డు డిక్లేర్‌చేసి, రెవెన్యూనుంచి ఆ విస్తీర్ణాన్ని తొలగించారు కూడా. ఇది అశ్వారావుపేట మండలం తిరుమలకుంట సంగతి. ఆ కుటుంబాలు పెట్టుకున్న గంపెడాశలు గంగపాలయ్యాయి. ఈరోజు దాకా పరిహారం చెల్లించలేదు. పెద్దసార్లు పదేపదే చెబుతున్న గడువులు తరచూ ముగిసిపోతున్నాయి కానీ., చివరికి దీన్ని నయవంచన అని అనాల్సిందే. ప్రతిష్టాకరమైన ఈ ఎత్తిపోతల విషయంలో ఎక్కడా లోపాలు రాకూడదని, ఏ ఒక్క నిరుపేదా ఇబ్బంది పడకూడదని., సర్కార్ ఆదినుంచీ బీరాలు పలుకుతున్నా క్షేత్రస్థాయిలో జరుగుతున్నదేమిటి. తిరుమలకుంట గ్రామ పరిసరాల్లోని కొందరు నిరుపేద గిరిజనుల సాగు భూములను ఈ ప్రాజెక్ట్ అవసరాలకోసం సేకరించి.,వారికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా దగా చేసింది నీటిపారుదల విభాగం. 2013-జాతీయ భూసేకరణ చట్ట నిబంధనలకు అనుగుణంగానే సమస్త ప్రక్రియను పూర్తిచేసి, ఆ భూములను అధికారికంగా తీసుకున్నట్లు ప్రకటించి, పహణీల్లోనుంచి ఈ రికార్డు హక్కుల్ని కూడా తొలగించివేశారు. వీళ్ళకిప్పుడు భూమీ లేదు.,పరిహారమూ లేదు. ఇంతకన్నా అమానవీయం మరొకటి ఉంటుందా అనేది నాగరిక సమాజం ఒక్కసారి ఆలోచించాలి. వాళ్ళకి రైతుబంధు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.

**రూ.96లక్షల టోకెన్ ఏ గంగలో కలిసిందో ?**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇరిగేషన్ విభాగంమీద తిరుమలకుంట గ్రామానికి చెందిన తెల్లం.లక్ష్ముడు అనే పేద గిరిజనుడు వ్యయ ప్రయాశలకోర్చి తెలంగాణా



హైకోర్టుని ఆశ్రయించిన విషయాన్ని అనేకమార్లు చెప్పడం జరిగింది. రిట్ పిటిషన్ నెంబర్లు : 12750/2021.,26746/2022 ల ద్వారా తనకు న్యాయం చేయాలని అర్థించాడు. తనకు గల 1.20 ఎకరాల భూమిని కాస్తా సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద అధికారికంగా సేకరించి, పహణీల్లోనుంచి తన హక్కుల్ని కూడా తొలగించి చివరికి తనకు పరిహారం ఇవ్వకుండా ఏడిపిస్తున్నారని లక్ష్ముడు న్యాయస్థానానికి విన్నవించుకున్నాడు. దీనికి పాల్వంచ స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ వారు హైకోర్టుకే లిఖితపూర్వక సమాధానం కూడా సమర్పించారు. ఆర్‌సినెంబర్:ఎ5/423/2019 తేది: 17.08.2019 ద్వారా కొత్తగూడెం అసిస్టెంట్ పేఅండ్ అక్కౌంట్స్ కార్యాలయ టోకెన్ నెంబర్: 2250453990 తేది: 21.03.2022 తో రూ.95లక్షల55వేల420 లు రైతులకు పరిహారంగా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాయని నమ్మబలికారు. సాక్షాత్తూ కోర్టునే బురిడీ కొట్టించారు. ఇంతవరకూ ఈ టోకెన్ కి అతీగతీ లేదు. ఏ గంగలో కలిసిందో తెలియదు. అసలు ఇస్తారో ఇవ్వరోకూడా ఇంజనీర్లు చెప్పడంలేదు. ఇరిగేషన్ విభాగం నోరు-కళ్ళు-చెవులు-మూసుకుని తనకేమీ తెలియనట్లు నటిస్తున్నది. మరి పేదవాడు ఏమైపోవాలి. వీరిని ఆదుకునే దిక్కేలేదా. ఆసుపాక మొదలుకుని రెడ్డిగూడెం దాకా గరిష్ఠంగా రూ.6కోట్ల భూపరిహారపు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి.

**మంత్రుల సమీక్షా ఒరగబెట్టిందేంలేదు ?**

గత ఏడాది ఫిబ్రవరి 26 సాయంత్రం ఓ మాజీ మంత్రివర్యులు., ఇరిగేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి, సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రగతిపై సమీక్ష జరిపారు. ఆశాఖ ఉన్నతాధికారులతోనూ ఆయన ఫోన్‌లో మాట్లాడారు. "2023 జూన్ చివరికల్లా" స్వర్గాన్ని భూమ్మీదకు తెచ్చేస్తామని ఆ మంత్రికి ఇంజనీర్లు హామీ ఇచ్చారు. ఈ వార్త ఆనాడు అనేక పత్రికలు ఛానళ్ళలో ప్రముఖంగా వెలువడింది. సత్తుపల్లి-అశ్వారావుపేట మండలాల్లో భూసేకరణ ప్రతిష్ఠంభన వల్ల పనులు ఆలస్యమవుతున్నాయనేది ఈ సమీక్షలో ధృవపడింది. ఆ సమస్యల పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను ఇంజనీరింగ్ విభాగం తలకెత్తుకుని "జూన్ నెలని" డెడ్‌లైన్ గా పెట్టుకున్న మాట నిజం కాదా. మరి ఈ గడువు ముగిసి 2024 సంవత్సరం నవంబర్ మాసం కూడా ముగిసి పోడానికి తపన పడుతున్నది. అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట-ఆసుపాక గ్రామాల మధ్యన ఆగిపోయిన నష్టపరిహార చెల్లింపుల ఊసేలేదే. అసలు ఇస్తారా ఇలానే కాలయాపన చేసి చివరికి మొండి చేయి చూపిస్తారా అనేది కూడా సందేహంగానే ఉన్నదని బాధితులు వాపోతున్నారు. ఈ పరిహారం చెల్లించకపోతే ఎత్తిపోతల పనులను బాధితులు ముందుకు సాగనీయరు. అందుకనే కాలువల తవ్వకాలు మూలనపడ్డాయి. ఓ కీలక ఇరిగేషన్ అధికారి వద్ద దీనిపై ప్రస్తావిస్తే ఆయన ఇచ్చిన సమాధానం ఏంటో తెలుసా ? " ఇప్పుడు ఈ 11,12 ప్యాకేజీలను పట్టించుకునే నాథుడే లేడు" ఇదీ ఆ అధికారి పెదవి విరుపు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ఇక ఎలా ముందుకు వెళుతుందో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఓ వక్క సీతమ్మసాగర్ (దుమ్ముగూడెం వద్ద) పనులకే క్లియరెన్స్ నేటికీ పెండింగ్ ఉండటున్నారు. గోదావరి వద్ద లిఫ్ట్ పాయింట్ మొదలు-సత్తుపల్లి ట్రంక్ దాకా మధ్యలో ఉన్న సమస్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లకు సంబంధించిన అంగుళం అంగుళం సమస్య ప్రభాతవార్త వద్ద ఉన్నది. అవన్నీ సీరియల్‌గా వెల్లడించడం జరుగుతుంది. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు శ్రద్ధ చేసి, పరిహారం ఇచ్చేలా చూడాలి. లేదా రెవెన్యూ రికార్డులనుంచి తొలగింపబడిన వారి హక్కుల్ని పునరుద్ధరించడమైనా జరగాలి. లేకపోతే ఆ పేద గిరిజనుల ఉసురు తగులుతుంది. ఇప్పటికే దాదాపు నాలుగేళ్ళవుతున్నది ఒక్కసారి ఆలోచించండి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అవార్డు డిక్లేర్ అయిన మూడేళ్ళ కాలపరిమితిలో పేమెంట్లు ఇవ్వకపోతే ఆ ప్రక్రియ సహజంగానే రద్దవుతుంది. ఇదే పాయింట్‌మీద బాధితులు హైకోర్టుని ఆశ్రయిస్తున్నారు.

# వామ్మో ..ఇదేమి అధికారి...


### ఓ పంచాయతీ కార్యదర్శి బూతుల పురాణం

### సమాచారం ఇద్దామని ఫోన్ చేస్తే బెదిరింపులు

### కార్యదర్శి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**చింతకాని, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ పరిధిలో భూమిని ఒక వ్యక్తి ఆక్రమించుకొని.. దానిని అనుభవిస్తూనే మరి కొంత భూమిని కలుపుకునేందుకు పన్నాగం పన్నినా సదరు ఆక్రమణ దారుడు ఏకంగా గ్రామానికి నీళ్ల అందించే వాటర్ ట్యాంక్ దగ్గర వరకు జెసిబితో మట్టిని తోడుతూ... తన ఆక్రమించుకున్న పొలంలో కలుపుకుంటున్నాడని సమాచారాన్ని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి కి సమాచారం ఇద్దామని ఫోన్ చేస్తే మీరు ఏమైనా పుడుంగులా ...మీరు ఎప్పుడు ప డితే అప్పుడు ఫోన్ ఎందుకు చేస్తారు? అసలు నేనెవరో తెలుసా ఏ నాయకుడు నన్ను ఏం చేయలేరు అంటూ బూతుల పురాణంతో ఇష్ట రాజ్యంగా మాట్లాడిన పంచాయతీ కార్యదర్శి నిర్వాకం చూస్తుంటే వామ్మో ఇదేమి అధికారి ఈ తరహాలో తీరు ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే మండల



పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీ గ్రామంలో సర్వేనంబర్ 134 లో ప్రభుత్వ భూమి ఉంది ఈ ప్రభుత్వ భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకున్నారు అలా ఆక్రమించుకోవడమే కాకుండా గత రాత్రి కాల సమయంలో సదరు ఆక్రమణదారుడు ఏకంగా జెసిబి సహాయంతో మరికొంత స్థలాన్ని తన పొలంలో కలుపుకుంటున్న క్రమంలో అదేవిధంగా కాకుండా ఏకంగా రక్షిత మంచినీటి పథకము వాటర్ ట్యాంకు దగ్గరకు వరకు మట్టిని తోడేసుకుంటూ వస్తున్నటువంటి పరిస్థితుల్లో గ్రామపంచాయతీ కార్యదర్శి సమాచారం ఇద్దామని గ్రామస్తులు ఒకరు కార్యదర్శి ఫోన్ చేస్తే తాను ఇష్టారాజ్యంగా బూతులు మాట్లాడటం జరిగిందని వారు తెలిపారు మీరు ఫోన్ చేస్తే నేను స్పందించాలా.... అసలు నాకెందుకు ఫోన్ చేస్తారు... ఐదు గంటల దాటితే అధికారికి ఫోన్ చేయకూడదని విషయం మీకు తెలియదా ....తోలుకుంటే తోలుకొనివండి . నన్నేం చేయమంటారు ...ఆయన మీరు ఫోన్ చేస్తే నేను భయపడతానా ...నన్ను ఎవ్వరూ ఏ నాయకుడు ఏమి చేయలేరు.. ఇది గుర్తు పెట్టుకోండి అంటూ అంటూ చరవాణిలో చిందులు వేయడం జరిగిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు గ్రామంలో నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజాభివృద్ధికి తోడ్పడాల్సిన అధికారి ఈ తరహాలో దుర్భాషలాడటం ఏంటని గ్రామస్తులు మండిపడుతున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఇట్టి కార్యదర్శి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

### విచారణ చేస్తాం ... ఎంపీఓ షేక్ ఫర్వీన్

నాగులవంచ రైల్వే గ్రామ పంచాయతీ కార్యదర్శి సమాచారం ఇద్దామని ఫోన్ చేస్తే గ్రామస్తులతో ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ నోటికి వచ్చినట్లు మాట్లాడాటం జరిగిందనే గతంలో కూడా ఈ విధంగానే వ్యవహరిస్తున్నాడనే తీరుపై "వార్త "ఎంపీ ఓ షేక్ పర్వీన్ ను వివరణ కోరగాఇట్టి విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చిందనీ దీనిపై పూర్తిస్థాయిలో విచారించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు

# ఏకలవ్య పాఠశాల విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమం

### -ఏరియా చికిత్స పొందుతున్న విద్యార్థిని ఆరోగ్య పరిశీలించిన ఎమ్మెల్యే డా.తెల్లం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య మోడల్ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న పెద్దనల్లబెల్లి గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గత మూడు రోజుల క్రితం ఏకలవ్య పాఠశాల సిబ్బంది ఆ విద్యార్థిని తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి విద్యార్థిని యొక్క ప్రవర్తన సరిగా లేదని ఇంటికి పంపించారు. స్వగ్రామం వెళ్ళిన తరువాత ఆ విద్యార్థిని మనస్థాపానికి గురై శనివారం ఇంట్లో ఉన్న గడ్డిమందును సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబసభ్యులు గమనించి వైద్యచికిత్సల నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలిసింది. జరిగిన సంఘటనను కుటుంబసభ్యులు, గ్రామస్తులు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు, భద్రాచలం ఐటిడిఏ పీఓకు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఆదివారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ విద్యార్థినిని పరిశీలించి ఆమె పరిస్థితిపై వైద్య సిబ్బందిని కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. కేవలం పాఠశాల నుంచి ఇంటికి పంపించిన కారణం చేతనే మనస్థాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడిందని తల్లిదండ్రులు ఎమ్మెల్యే ముందు మొర పెట్టుకున్నారు. ప్రస్తుతం ఆ విద్యార్థిని ఇన్‌సెంటీవ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతుంది.

# అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో పోరాటాలు

గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు ప్రజలకిచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో విఫలమైనందున అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో సమసమాజం కొరకు పోరాటాలు తీవ్రతరం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్స వాల్లో భాగంగా మండలంలోని సీతానాగారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత జెండావిష్కరణ చేసి అమరులకు జోహార్లు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నదని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని విమర్శించారు. వర్గ పోరాటాల ద్వారా పేదల రాజ్యాన్ని స్థాపించడం కోసం అమరవీరుల పోరాటాల స్ఫూర్తితో ముందడుగు వేయాలన్నారు. ఇదే అమరులకు మనమిచ్చే నిజమైన నివాళి



అన్నారు. ఈ కార్యక్రమంలో ఈరెల్లి మల్లేషం, బాలగాని వీరమల్లు, వీరెల్లి కొమురయ్య, ముయ్యబోయిన భద్రక్క, తాటి పాపయ్య, పొడుగు వీరయ్య, గండపు విజందర్‌రెడ్డి, తాటి బాలయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

## పలువురికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త

పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను, ప్రమాదాల్లో గాయపడిన వారిని కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. గూడూరు ఎస్సీ కాలనికి చెందిన నాగుల మహేందర్ మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లిన నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.2 వేల నగదు, బియ్యం వారికి సాయంగా అందజేసారు. అదేవిధంగా చంద్రుగూడెం ఎస్సీ కాలనీకి చెందిన గుండమల్ల వెంకన్న కూడా ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించి బియ్యం అందజేసారు. అనంతరం చంద్రుగూడెం, గూడూరు ప్రాంతాల్లో ఇటీవల పలు కారణాల నేపథ్యంలో



గాయపడిన ఎండి అంకూస్, శింగుడాల శాంతివర్ధన్, ఇండ్ల శ్రీకాంత్‌లను కాంగ్రెస్‌నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డితో పాటు ఎండి రసూల్, చంటి స్వామి, రాములు, వెంకన్న, కట్టయ్య, హుసేన్, సురేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శస్త్రచికిత్స చేసుకున్న వ్యక్తికి పరామర్శ

కేసముద్రం, నవంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ శ్రీనివాస్‌నాయక్‌కు ఇటీవల అసెండిసైటిస్ శస్త్రచికిత్స జరగగా ఆయనను కేసముద్రం సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని మనోధైర్యం చెప్పారు. ఆయన వెంట సంస్థ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్, గాజుల రవి, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం

గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన గుండమల్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మృతుడి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసారు. కార్యక్రమంలో ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, దోమ ఉపేందర్, కుమారస్వామి, మండల మల్లేష్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

పేట, నవంబర్ 10, ప్రభాతవార్త:

వర్ధన్నపేట పురపాలక సంఘం నందు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను 11వ, 7వ వార్డులో ఎన్యుమరేటర్లు సర్వే చేసే నమూనాను ఆదివారం వరంగల్ అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి పరిశీలించారు. వారికి వచ్చే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అసిఫ్, ఎన్యుమరేటర్ సూపర్ వైజర్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## షాదీఖానా నిర్మాణ కమిటి ఎన్నిక

కేసముద్రం, నవంబర్ 10, ప్రభాతవార్త

కేసముద్రంలో షాదీఖానా (కమ్యూనిటీహాల్) నిర్మాణ కమిటి ఏర్పాటు సందర్భంగా ఆదివారం మండలంలోని ముస్లిం సోదరులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా షేక్ మహ్మదలీ, యాకుబ్‌పాషా, షేక్‌జానీ, ప్రధాన కార్యదర్శిగా షేక్ జావెద్, కార్యదర్శులుగా ఎండి అల్లావుద్దీన్, ఎండి తాజుద్దీన్, కోషాధికారిగా షేక్ అక్బర్, సలహాదారులుగా ఎండి జలాల్‌షరీఫ్, ఎండి అమీరుద్దీన్, షేక్ ఖాదరలీలను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మరో 15 మందిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సన్న రకం ధాన్యం రైతుల ఖాతాలకు బోనస్ జమ.

### కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త సుబేదారి:

సన్న రకం ధాన్యం కొనుగోలు అనంతరం ఆన్లైన్ అయిన వెంటనే రైతుల ఖాతాకు ధాన్యం డబ్బులతో పాటు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఉన్నారు. ..ఆదివారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం (రాంనగర్ )లో నందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ ధాన్యం కేంద్రం వద్ద తూకానికి వచ్చిన ధాన్యపు రాశులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఏ రకం ధాన్యం వస్తుందని, కొనుగోలు చేస్తున్న ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ ఎలా చేస్తున్నారని, ఇప్పటివరకు ఎన్ని నమోదు చేశారని, గన్ని సంచులు సరిపోను ఉన్నాయా అని, ఎంతమంది రైతులు ధాన్యం అమ్మినారు, ఏ మిల్లుకు ధాన్యాన్ని తరలిస్తున్నారనే వివరాలను అధికారులను, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు ధాన్యం తీసుకువచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చిన ధాన్యంలో తేమ శాతం పూర్తయిన వెంటనే కాంటాలను పెట్టాలని అన్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బుల విషయంలో రైతులు ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దన్నారు. సన్నరకం ధాన్యానికి డబ్బులతో పాటు బోనస్ డబ్బులు కూడా జమవుతాయని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ధాన్యం కొనుగోలుకు త్వరగా కాంటాలు పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి నీరజ, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు




## హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సందడి

గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త



గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు సందడి చేసారు. ఆ పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ వృత్తులు, ఉద్యోగాల్లో స్థిరపడి స్థానికంగానే కాకుండా వివిధ ప్రాంతాల్లో ఉంటున్న పూర్వ విద్యార్థులందరూ తాము చదువుకున్న పాఠశాలే వేదికగా ఆదివారం కలుసుకున్నారు. ఆప్యాయంగా పలకరించుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పట్లో తమకు విద్యాబోధన చేసిన గురువులను పిలిపించుకొని వారిని ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. సమావేశానంతరం సామూహిక భోజనాలు చేసి పరస్పరం వీడ్కోలు చెప్పుకున్నారు. తీయని అనుభూతితో వెనుదిరిగి వెళ్లిపోయారు.

## వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధుల పరామర్శ

గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త



విధినిర్వహణకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన అటవీ ఉద్యోగి, స్థానిక అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు కృష్ణమూర్తిని అసోసియేషన్ సభ్యులు ఆదివారం పరామర్శించారు. పట్టణంలోని చంద్రుగూడెంలోని ఆయన నివాసానికి వెళ్లిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## శివయ్యకు గోధుమలతో అభిషేకం

గూడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త

పవిత్ర కార్తీకమాసోత్సవ పూజల్లో భాగంగా గూడూరులోని సనాతన శివాలయంలో ఆదివారం కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆరోజు వేకువ జామున్నే గుడికి తరలి వెళ్లిన భక్తులు శివ పార్వ తులను దర్శించుకొని శివలింగానికి అభిషేకాలు, అర్చనలు చేసారు. ఆరోజు రాత్రి పూజల్లో భాగంగా శివలింగానికి జల, క్షీరాభిషేకాలు నిర్వహించి అనంతరం గోధుమలతో అభిషేకించారు. ఆ తర్వాత ప్రతిరోజు మాదిరిగానే ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభానికి ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు. ఆదివారం నాటి పూజల్లో స్థానిక ఎస్ఐ గిరిధర్‌రెడ్డి దంపతులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.



# మండలంలో ఆ "అధికారిణి" ఉన్నట్టా..లేనట్టా..?

**నర్సింహులపేట,ప్రభాతవార్త :**

ఆమె మండలంలోని ప్రధాన శాఖకు ఉన్నతాధికారి.ఆ అధికారిణి ఫైల్ పైన సంతకం పెడితేనే.. కీలక సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.అధికారిని సంతకం కొరకు ప్రతిరోజూ ఎంతో మంది ఎదురు చూస్తూ ఉంటారు.మండలంలోని అధికారుల పనితీరును కూడా పర్యవేక్షించే బాధ్యత ఆ అధికారి నిదే.. అయితే ఇన్ని కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సిన ఆ అధికారిని మాత్రం అసలు ఉద్యోగంలో ఉన్నట్టా.. ఉంటే ఎందుకు పాల్గొనడం లేదని..ఒకవేల విధులకు మోనంగానే ఉంటున్నారా..? అసలు ఏం జరుగుతుందనే.. విషయంపై మండలంలో చర్చగా మారింది.నర్సింహులపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి గత కొంత కాలంగా మండలంపై పర్యవేక్షణ కొరవడిందని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉంటున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక,విద్య,రాజకీయ కుల గణన సర్వే నిర్వహిస్తుండగా.. ఆదివారం తొర్రూరు ఆర్డీఓ గణేష్ మండలానికి రాగా అందుబాటులో లేదని తెలిసింది.వివిధ జిల్లా అధికారులు పరిశీలకు వస్తున్నా..ఆమె మాత్రం ఉండడం లేదనే విమర్శలు అధికారులు బాహ్యాంటంగానే చర్చించుకుంటున్నారు.ఇట్టి కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిన అధికారి రాకపోవడంతో ఆమె బాధ్యతలు కూడా మండల పంచాయతీ అధికారులే నిర్వహిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది.కుల గణన సర్వే పరిశీలనకు వచ్చిన జడ్పీ సీఈఓ పురుషోత్తం కూడా ఆ అధికారిపై రహస్యంగా వివరాలను ఆరా తీసినట్లు తెలుస్తోంది.ఏది ఏమైనా మండలానికి ఇలాంటి అధికారిని నియమించడం సరికాదనే రాజకీయ విమర్శలు వస్తున్నాయి.గతంలో ఉన్న మండలాధికారి సక్రమంగా విధులు నిర్వహించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజా ప్రతినిధులతో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని కానీ ఇలాంటి వారితో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అభివృద్ధిలో వెనుకబడతాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సాఫీగా కొనసాగుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వే

**-సర్వేకు సానుకూలంగా స్పందిస్తున్న కుటుంబ యజమానులు**

**-సర్వే ద్వారా సంక్షేమ పథకాలకు ఎలాంటి ఆటంకాలు ఉండవంటు అధికారుల భరోసా**

**-కుటుంబాలు యజమానులు చెబుతున్న వివరాలు గోప్యంగా ఉంచబడుతాయంటున్న అధికారులు**

సంగెం, నవంబర్ 10, ప్రభాతవార్త





ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా ప్రతిపాదికన కులగణనతో పాటు సమగ్ర కుటుంబ సమాచార ప్రక్రియ సేకరించే దిశగా ముందడుగు వేసింది. ఈ నేపథ్యంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులను సర్వం సిద్దం చేసి 9వ తేది నుండి 18వ తేది వరకు సర్వే చేపట్టడానికి అధికారులను రంగంలోకి దింపింది. సర్వేలో భాగంగా ఈ నెల 9 నుండి 18 వరకు ఒక్కొక్క ఎన్యూమనేటర్ 150 ఇండ్ల చొప్పున సర్వే నిర్వహిస్తారు. ఇందులో 19వ తేది నుండి 27వ తేది వరకు డేటా ఎంట్రీ చేయాల్సి ఉంటుంది. ఇదే రోజు నుండి 30వ తేది వరకు కుటుంబ సర్వే సమగ్ర ప్రక్రియ ముగిసినట్లుగా ప్రభుత్వానికి నివేదికలు అందజేయాల్సి ఉంది. కాని అందుకు బిన్నంగా సర్వేలో ఏమైనా జాప్యం జరిగినట్లయితే మళ్లి తిరిగి సర్వే గడువును పొడిగించే దిశగా అడుగులు వేస్తుందని సర్వే వర్గాల ద్వారా సమాచారం. ఇదిలా ఉంటే ఇక గ్రామాల్లోని కుటుంబ సర్వేలోకి వెళితే ఆయా కుటుంబ యజమానులు సమగ్ర కుటుంబ కుల గణన సర్వేను స్వాగతి స్తున్నట్లు కనిపిస్తుంది. ఎన్యూమనేటర్ అధికా రులు వారు నియమిం చుకున్న వాలంటీర్లు వార్డుల వారిగా ఉదయం 8 గంటలకే సర్వేలో పాల్గొంటున్నారు. వారి కోసం ఆయా గ్రామాల్లోని కుటుంబ యజమానులు మా ఇంటికి ఎప్పుడు వస్తారో కళ్లలో వత్తులు వేసుకున్నట్లుగా ఎదురు చూస్తున్నారు. అత్యంత ఉత్సాహంతో కుటుంబ సమాచారం సర్వే అధి కారులకు వివరిస్తు న్నారు. ఇంత వరకు భాగానే ఉంది కాని ప్రభుత్వం సమాచారం ఇచ్చిన ప్రశ్నావళిలో భాగంగా మొత్తం 57 ప్రశ్నలకు కుటుంబ యజమానులు వివరాలు ఇవ్వాల్సి ఉంది. ఇందులో స్మార్ట్‌ఫోన్, కీప్యాడ్(నెంబర్ గల చిన్నఫోన్) మొదలుకుంటే వారి స్థిరాస్తుల గృహోపకరణాలు, చిన్న, పెద్ద వాహనాలు, వ్యాపారం, ఉద్యోగం, పశుసంపద, వ్యవసాయం, వారు నివసించే నివాసాల స్థితి వివరాలతో కూడిన ప్రశ్నావళితో కొందరు కుటుంబ యజమానులు మాత్రం వీటిపై పలు అనుమానాలతో ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు రాకుండా పోతాయా అంటూ సర్వే అధికారులను అడుగుతున్నట్లుగా సమాచారం. అందుకు అధికారులు పై జిల్లా అధికారులకు ఇట్టి విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది. కుటుంబ విషయాలు తెలపడానికి అనుమానం వ్యక్తం చేస్తుండటంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి ఇబ్బంది ఉండవని, కుటుంబ యజమానులకు అధికారులు భరోసా ఇస్తున్నారు. ఇటీవల సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి, గవిచర్ల గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేపై పర్యవేక్షణకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద వచ్చిన సందర్భంలో కుటుంబ యజమానులతో మాట్లాడుతూ కుటుంబ సర్వేకు ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి మెలికలు ఉండవని సర్వే ద్వారా ఆగి పోతాయనే అనుమానాలు సరైనది కాదని సంక్షేమ పథకాలకు ఎలాంటి డోకా ఉండదని వారికి భరోసా ఇచ్చారు. నిర్భయంగా తమ కుటుంబ సమాచార వివరాలు ఇవ్వాల్సిందిగా కోరుతూ మీ కుటుంబ వివరాలన్ని గోప్యంగా ఉంచబడుతాయని కలెక్టర్ తెలిపిన విషయం విధీతమే. గ్రామాల్లో చేస్తున్న సర్వేలో కుటుంబ యజమానులు చెప్పిందే రాసుకుంటున్నామని వారిని ఎలాంటి ఒత్తిడి చేయడం లేదని ఆయా మండలాల తహసీల్దార్లు, సర్వే అధికారులు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే పార్ట్ సెకండ్‌లో పొందపర్చిన ప్రశ్నావళిలో కులం, మతం, కులవృత్తులు, కుల రిజర్వేషన్, కులాంతర వివాహాలు, రాజకీయ నేపథ్యం కుటుంబాల్లోని ప్రజాప్రతినిదులుగా పనిచేశారే అనేవాటిపైన మాత్రమే కుల గణనలో పేర్కొన్న అంశాలపై యజమానులు వీటిపై ఎలాంటి అనుమానాలు లేకుండా నర్భయంగానే వ్యవహరిస్తూ సర్వేకు నిర్భయంగా సహకరిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సర్వేలో ముఖ్యమైనది కుల గణన సర్వే మాత్రమే ముఖ్యంగా ప్రమాణికం. రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఇతర కులాల కంటే బీసీ వర్గాలదే పై చేయిగా ఉంటుందని తెలంగాణ రాష్ట్రంలో వారిదే ప్రభుత్వాని అధికారం చేజిక్కించుకోవడానికి ఎలాంటి సందేహాలు అవసరం లేదని సర్వేల ద్వారా త్వరలోనే తేలనుంది. ఏదేమైనా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగానే కొనసాగుతుంది. కుటుంబ యజమానుల ద్వారా మంచి స్పందన వస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు

## రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కుసుమ రాజన్‌బాబు

కొత్తగూడ నవంబర్ 10 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్షులు రాజ్‌కుమార్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంకు చెందిన కుసుమ రాజన్ బాబు మండల పద్మశాలీ సంఘం అధ్యక్షులుగా చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడిగ కుసుమ రాజన్‌బాబు ను ఎన్నికోవడం జరిగింది. పద్మశాలీ కులస్తులతో పాటు మండల ప్రజలు అతనికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నున్ను తెలంగాణ పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు తెలంగాణ పద్మశాలీ సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

పర్వతగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ప్రత్యేక ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్‌లో అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని పరిశీలించారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల నుండి దరఖాస్తులు తీసుకుంటున్న బూత్ లెవల్ ఆఫీసర్లు బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపిడివో శంకర్‌నాయక్, ఆర్ఐ భారతి, బిఎల్‌వోలు కరుణాకర్, అరుణాదేవి, శోభారాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

సంగెం, నవంబర్ 10, ప్రభాతవార్త





రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సంగెం మండల పరిధిలోని కాపులకనపర్తి గ్రామంలో గల రైతు సేవా సహకార సంఘంలోని ఎఫ్‌ఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యంను నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కల్లాల వద్దకు వచ్చి కొనుగోలు చేసే మధ్య దళారులకు విక్రయించి మోసపోవద్దని మధ్య దళారులు రైతుల వద్ద ఖరీదు చేసి వివిద భినామీ పేర్లతో పాస్‌బుక్కులు తెచ్చి వారిపేరు మీదనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి వారిపేర బిల్లు పొందుతున్నట్లుగా ఫిర్యాదులు వస్తున్నాయని అలాంటి వారిపై వ్యవసాయ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి గోనె సంచులకు పరిమితి ఇవ్వాల్సి ఉందని ఇలాంటి మధ్య దళారుల వ్యాపారాన్ని అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు ఈ సందర్భంగా ఆయన సమాచారం ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని వర్షాలు పడే సూచన ప్రభావం ఉంది కనుక వారికి తాటిపత్రులు అందుబాటులో ఉంచాలని రవాణా, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటిచైర్మన్ దొమ్మటి సంపత్‌గౌడ్, తహసీల్దార్ రాజ్‌కుమార్, సొసైటి డైరెక్టర్లు సోలగూడి భాస్కర్‌రావు, బానోతు కిషన్‌నాయక్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగాం రమేష్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కిషోర్‌యాదవ్, ఆశలపల్లి మాజీ సర్పంచ్ కిషోర్‌యాదవ్, సొసైటి సీఈవో రాసమల్ల రమణాచారి, తీగరాజుపల్లి గ్రామ పార్టీ అద్యక్షుడు కందికొండ వెంకన్న, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.